www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 330 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Friday, March,13, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

# 'మోడీజి -ఎల్‌పిజి'

## గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన

### - పార్లమెంటు నుంచి బయటకు చేరిన నిరసనలు





**న్యూఢిల్లీ,మార్చి12 :'మోడీజి -ఎల్‌పిజి' అంటూ ప్రతి పక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేప ట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధాన మివ్వాలని డిమాండ్ చేశారు. కాం గ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేం దర్, కామ్ సరెండర్', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు.**

పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎస్టీపిన్స్ ÷ల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెం దవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురువుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు. గ్యాస్‌పై అబద్ధాలాడుతున్న మోడీ సర్కారుగ్యాస్ కొరత విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ మండిపడింది.




## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో..

### - ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
### - ఫ్యూచర్‌సిటిలో ఏర్పాటుకు భూమి కేటాయిస్తాం..

**హైదరాబాద్,మార్చి12 : నెట్‌ఫ్లిక్స్‌ను హైద రాబాద్‌కు ఆహ్వాని స్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుంద ని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్ సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బాల్యం నుంచే తనకు సినిమా లు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిం దంటే హాలీ వుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు.**

నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజంకాబో తోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడి యోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉం టుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నా మని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వ డానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొ న్నారు. నెట్ ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్ర మానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి.శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి,నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడి యోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలం గాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు.


## దేశంలో గ్యాస్, పెట్రోల్ కొరత లేదు..

### - కేంద్రమంత్రి ప్రకటన..



ఢిల్లీ,: ఇరాన్ యుద్ధం కారణంగా, దేశంలో గ్యాస్, పెట్రోల్ సంక్షోభంపై కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేశారు. దేశంలో గ్యాస్, పెట్రోల్ కొరత లేదని స్పష్టం చేశారు. గృహ వినియోగదారులకు ఎలాంటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకు న్నామని వెల్లడించారు. కమర్షియల్ గ్యాస్‌ను బ్లాక్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

## అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం ముగింపునకు ఇరాన్ మూడు షరతులు




ఢిల్లీ,: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా, ఇజ్రాయెల్‌తో జరుగుతున్న ఘర్షణకు ముగింపు పలకడానికి ఇరాన్ మూడు కీలక షరతుల ను ముందుకు తెచ్చింది. ఒకవైపు శాంతి కోసం ప్రతిపాదనలు చేస్తూనే, మరోవైపు తమపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఆ దేశ సైన్యం హెచ్చ రికలు జారీ చేసింది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేది కగా ఈ షరతులను ప్రకటించారు. రష్యా, పాకిస్థాన్ దేశాధినేతలతో మాట్లాడిన తర్వాత ఆయన ఈ పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్, అమెరికా ప్రారంభించిన ఈ యుద్ధాన్ని ముగించాలంటే ఇరాన్ చట్టబద్ధమైన హ క్కులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు సీఎం పినరయి విజయన్ లేఖ..



కల్పేట: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నుంచి కల్పేట ప్రభుత్వ ఎల్పీ పాఠశాల విద్యార్థులకు అందిన సమాధాన లేఖ ఆనందాన్ని నింపింది. కొత్త పాఠశాల అందమైన వాతావరణంలో చదువుకోవడానికి, ఆడుకోవడానికి వీలు కల్పిస్తుందని సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ముండక్కై విపత్తు బాధితుల కోసం ఏర్పాటు చేస్తున్న కొత్త టౌన్‌షిప్‌లో పాఠశాలను మార్చుతామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ లేఖ రాశారు. దీనికి ప్రతిగా ముఖ్యమంత్రి సమాధాన లేఖ పంపారు.



## ఇకపై ప్రభుత్వ శాఖలకు ఈవీ వాహనాలే

### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ప్రభుత్వ శాఖలు ఇకనుంచి తప్పని సరిగా ఎలక్ట్రిక్ వాహనాలను (ఇఎ) మాత్రమే కొను గోలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాలుష్య రహిత రవాణా వ్యవస్థ లక్ష్యంగా పని చేయాలని చెప్పారు.కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని ప్రభుత్వ శాఖలు అద్దెకు తీసుకునే వాహనాలు సైతం ఈవీలే ఉ ండాలని తెలిపారు. రవా ణా శాఖలోని మాన్యువల్ విధానాలకు స్వస్తి చెప్పా లని, మొత్తం ఆన్లైన్లోనే కార్యకలాపాలు కొనసాగించా లని ఆదేశించారు. ముఖ్యమంత్రి రవాణా శాఖ అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ శాఖ ఉన్న తాధికారులతో సమీక్షించారు.

## ప్రజా సేవలో భాగస్వామ్యం.. భగవంతుడిచ్చిన వరం..

### ప్రజా ప్రతినిధులకు ప్రజా సేవే తొలి ప్రాధాన్యం ఉండాలి.. ఎన్నికల వరకే రాజకీయాలు, గెలిచిన తర్వాత ప్రజల సేవకులం: మంత్రి పొంగులేటి



ఖమ్మం,మార్చి12 : గురువారం నాడు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతిని ధులకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతి థిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మరియు సర్పంచులకు హృదయపూర్వక శు భాకాంక్షలు. భగవంతుడు మనకు ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే ఒక అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చారు. మనం చేసే పని, మనం లేకు న్నా నాలుగు కాలాల పాటు మన గురించి గొప్పగా చెప్పుకు నేలా ఉండాలని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, గెలిచిన తర్వాత మనమంతా ప్రజల సేవకు లం మాత్రమే. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయా లి.ఏ పార్టీ, ఏ జెండా అనేది ముఖ్యం కాదు, ప్రజలకు మ ంచి చేశామా లేదా అనేదే ముఖ్యమని అన్నారు.

## కాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

### తృటిలో తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి - తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు



జమ్ము,మార్చి12 : జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతాసిబ్బంది అప్రమత్తమవడంతో..ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20ఏళ్లుగా తాను ఫరూక్ నుచంపాలనుకుంటున్నానని నిందితుడు పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్మూ కశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లా ంక్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు.దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమల్‌సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు. జమ్మూలో దుకాణాలు నడుపుతోన్న కమల్ విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడించాడు. గత 20 ఏళ్లుగా తాను ఫరూక్ అబ్దుల్లాను చంపాలనుకుంటున్నానని పేర్కొన్నాడు.



## మేం తలచుకుంటే ఇరాన్ అంధకారంలోకి

### - గంటలోనే ఇరాన్ విద్యుత్ వ్యవస్థను ధ్వంసం చేయగలమని ట్రంప్ హెచ్చరిక
### - కాలిఫోర్నియా తీరంలో డ్రోన్ దాడికి ఇరాన్ కుట్ర పన్నుతోందని ఆరోపణ
### - ఇరాన్ నౌక, వాయుసేనలను ఇప్పటికే నిర్వీర్యం చేశామని వ్యాఖ్య..

వాషింగ్టన్: ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము తలచుకుంటే కేవలం గంట వ్యవధిలోనే ఇరాన్ విద్యుత్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయగలమని తీవ్రంగా హెచ్చరించా రు. అదే సమయంలో, కాలిఫోర్నియా తీరంలో ఒక పడవ నుంచి డ్రోన్‌లతో దాడి చేసేందుకు ఇరాన్ పన్నుతున్న కుట్రపై తమ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. కెంటకీ,ఒహియో పర్యటనలఅనంతరం జాయింట్ బేస్ ఆండ్రూ స్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్ ఇరాన్‌తో యుద్ధంపై కీలక విషయాలు పంచుకున్నారు. "మేం తలచుకుంటే గంటలో వారి విద్యుత్ సామర్థ్యాన్ని కూల్చివేయగలం. దాన్ని మళ్లీ నిర్మించుకోవడానికి వారికి 25 ఏళ్లు పడుతుంది. కానీ మేం అలా చేయాలనుకోవడం లేదు" అని అన్నారు. ఇరాన్ సైనిక శక్తిని ఇప్పటికే తాము నిర్వీర్యం చేశామని, వారి నౌకాదళం, వాయుసేనలను తుడిచిపెట్టేశామని చెప్పారు. అమెరికా చేపడుతున్న సైనిక చర్యకు ఇతర శక్తిమంతమైన దేశాల నుంచి ప్రైవేట్‌గా మద్దతు లభిస్తోందని ట్రంప్ పేర్కొన్నారు.

# పదవులు శాశ్వతం కాదని మనం చేసిన అభివృద్ధి పనులే శాశ్వతం మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్ మార్చి12 ప్రజా దర్బార్ మక్తల్ పదవులు శాశ్వతం కాదని మనం చేసిన అభివృద్ధి పనులే శాశ్వతమన్నారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. మక్తల్, మాగనూర్ లలో జరిగినరంజాన్ తోఫా,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇప్పటి వరకు మక్తల్ నియోజకవర్గం లో దాదాపు ఒక వెయ్యి ఒక వంద కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు మంత్రి తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక మక్తల్ లో ఇప్పటివరకు ఎనిమిది సార్లు ఈ చెక్కులను ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. పేదింటి ఆడ పిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు సరైన సమయంలో చెక్కులను ఇవ్వడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆసరా దొరుకుతుందని తెలిపారు. ఈ దసరా లోపు మక్తల్ లో 150 పడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. హామ్ టెండర్ ద్వారా 210 కోట్ల తో మక్తల్ – నారాయణపేట రోడ్డు ను నాలుగు లేన్ ల రహదారిగా మారుస్తున్నామని వెల్లడించారు. 230 కోట్లతో గోలపల్లి వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. మక్తల్ చెరువును సుందరీకరణ చేసి త్వరలో అందుబాటులోకి తెస్తున్నామన్నారు. 25 కోట్ల తో మక్తల్ నడిబొడ్డున అన్ని హంగులతో అధునాతన స్టేడియాన్ని నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడతానన్నారు మంత్రి శ్రీహరి. ఇప్పటి వరకు దాదాపు 1100 కోట్ల నిధులు మక్తల్ అభివృద్ధి కి తీసుకొచ్చామని తెలియజేశారు. పదవులు కాదు శాశ్వతం మనం చేసిన అభివృద్ధి పనులు శాశ్వతం అని మంత్రి పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే అని, ఎన్నికల తర్వాత ధ్యాస మొత్తం అభివృద్ధి పైనే ఉండాలన్నారు. రాజకీయాల కతీతంగా అర్హులైన ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు.ప్రతీ పేదవాడికి నెలకు 6కిలోల సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు లాంటి పథకాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. మేము గెలవగానే అధికారం నెత్తికి ఎక్కించుకోలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో నా దగ్గరుండే 5 శాఖలకు సంబంధించి 510 కోట్లు బడ్జెట్ కేటాయించగా ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చాక 6200 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు గా ఎన్నికైన మమ్మలను ప్రశ్నించే అధికారం ప్రజలకు ఉండాలన్నారు. మీరు ప్రశ్నించకపోతే అభివృద్ధి లో వెనకబడి పోతారన్నారు. మీ అవసరలను పూర్తి స్థాయిలో తీర్చే బాధ్యత మాదని తేల్చి చెప్పారు. పుట్టిన గడ్డకు ఋణం తీర్చుకునే అవకాశం దొరికినందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. గతంలో మహిళలకు చీరలు ఇస్తే చేలల్లో అడవి జంతువులు రాకుండా కట్టడానికి ఉపయోగపడేవన్నారు. ఇప్పుడు పేదవాడు కూడా పండగలను ఘంగా జరుపుకోవాలని ప్రభుత్వం నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తుందని తెలిపారు.ఇక్కడి ప్రాంత ప్రజలు కుల మతాలకతీతంగా అన్నదమ్ముల లాగ కలిసి జీవించే సంస్కృతి ఉందన్నారు.మక్తల్ లో రాబోయే ఎన్నికల్లో ప్రోగ్రెస్ కార్డు చూపించే ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో మక్తల్ రూపు రేఖలు మారుస్తానని మంత్రి వాకిటి శ్రీహరి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ మానస హన్మంతు,మాగనూర్ సర్పంచ్ జనార్ధనమ్మ,మక్తల్ తహసీల్దార్ సతీష్ కుమార్, మాగనూర్ తహసీల్దార్ సురేష్, కౌన్సిలర్లు,స్థానిక నాయకులు పాల్గొన్నారు

# పేదల గూళ్లు కూల్చివేతలపై జాగృతి ఆగ్రహం వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి



హైదరాబాద్, మార్చి 11(ప్రజాదర్బార్ ): ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేయడంపై తెలంగాణ జాగృతి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్‌కు జాగృతి నేతలు జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కె. శివశంకర్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల పేదలు నిరాశ్రయులవుతున్నారని వారు పేర్కొన్నారు. పునరావాసం కల్పించకుండా ఇళ్లను కూల్చివేయడం సామాజిక న్యాయానికి విరుద్ధమని విమర్శించారు.భూదాన్ ఉద్యమ ఆశయాలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.బాధితులకు మద్దతుగా నిలిచిన కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని, కేవలం కొద్దిమందికే టోకెన్లు ఇచ్చి సమస్యను ముగించాలనే ప్రయత్నం సరికాదని పేర్కొన్నారు. నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణమే పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే న్యాయం కోసం పోరాడుతున్న వారిపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు రయకంటి జగన్, అన్నబోయిన శ్రీశైలం, విజయ భార్గవ రెడ్డి, సిహెచ్. వీరేష్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మరో మారు మానవత్వాన్ని చాటుకున్నారు మంత్రి వాకిటి శ్రీహరి





మక్తల్ మార్చి12 ప్రజా దర్బార్ మక్తల్ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ధ్యేయంగా మరో మారు మానవత్వాన్ని చాటుకున్నారు మంత్రి వాకిటి శ్రీహరి. ఈరోజు ఉదయం బెంగళూరు జాతీయ రహదారిపై పాల్మాకుల వద్ద జరిగిన బైకు యాక్సిడెంట్లో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు . అటుగా మక్తల్ పర్యటనకు వెళ్తున్న మంత్రి వాకిటి శ్రీహరి తన కాన్వాయ్‌ని ఆపి రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాలను తన సిబ్బంది తో కలిసి తాను స్వయంగా పక్కకు తీశారు. చూడటానికి ఆ ఇద్దరు యువకుల మృతదేహాలు తలలు పగిలి భీతాహావకర పరిస్థితిలో ఉన్నాయి. అధికారిక పర్యటన కు వెళ్తున్న మంత్రి తన చేతికి రక్తపుమరకలు అంటుతున్నా వాటిని ఏ మాత్రం లెక్క చేయకుండా ఆ డెడ్ బాడీ లను పక్కకు జరిపారు. అంబులెన్స్ ను పిలిపించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రజా ప్రతినిధులు అంటే ఖద్దరు బట్టలు వేసుకొని కార్లల్లో తిరగడం కాదు... ఆపదలో ఉన్నవారిని తక్షణమే ఆదుకోవడమని అందరికీ తెలిసేలా చేశారు మంత్రి వాకిటి శ్రీహరి. సహాయక చర్యలు చేపట్టిన మంత్రి పై ప్రయాణికులు ప్రశంసల జల్లు కురిపించారు.

# గ్రామపంచాయతీలలో నిధుల పంచాయతీ




కాల్వశ్రీరాంపూర్,మార్చి12(ప్రజాదర్బార్): గ్రామపంచాయతీలలో నిధుల పంచాయతీ మొదలయ్యింది.ఈ చిత్రంలో కనిపిస్తున్నది కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనం,చెత్త నుండి సంపద తయారీ కేంద్రం.మాజి సర్పంచ్ బండ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో వైకుంఠధామం,పారిశుద్ధ్యం,నీటి సదుపాయం,మోటార్ల మరమ్మత్తు,నర్సరీ నిర్వహణ, నూతన గ్రామ పంచాయతీ లాంటి అభివృద్ధి పనులు చేపట్టారు.ఈ గ్రామానికి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు కూడా వచ్చింది.సుమారు రూ.5 లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉంది.ఎంబిలు సైతం పూర్తి చేశారు.గ్రామ పంచాయతీలకు కొత్త పాలకవర్గాలు రావడంతో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను రెండు విడతల్లో కేంద్రం ఇటీవలే విడుదల చేసింది.మూడో విడత నిధులు కూడా త్వరలో మంజూరు కానున్నాయి.గతంలో అభివృద్ధి పనులకు అప్పులు తెచ్చి మరి నిర్మాణాలు చేపట్టామని మాజీ సర్పంచులు అంటున్నారు.కేంద్రం నుంచి వచ్చిన నిధులను తమకే చెల్లించాలని పట్టుబడుతున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పలు గ్రామపంచాయతీల్లో కొత్త,పాత సర్పంచుల మధ్యల నిధుల పంచాయితీ మొదలైంది. 2024 ఫిబ్రవరిలో పాత పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో కార్యదర్శులు తాగునీరు.విద్యుత్ బిల్లులు.,పారిశుద్ధ్యం పనులు,కార్యాలయ నిర్వహణతో పాటు రకాల పనులను అప్పులు తెచ్చి వెచ్చించారు.సీసీ రోడ్లు మురుగు కాలువలు,వీధి దీపాలు,బోర్లు వేయడం,ప్రభుత్వ ఆదేశాలు సార్ పలు నిర్మాణాలు చేపట్టారు.ఇందుకు సంబంధించిన బిల్లులు రావాల్సి ఉన్నాయని వీరి వాదన,మరోవైపు కొత్త సర్పంచులు గ్రామాల్లో సమస్యల పరిష్కారం సిబ్బంది వేతనాలు బకాయిలు ఉండడంతో వాటిని నిధులు కావాలని పట్టుబడుతున్నారు. 2023-24 గ్రాంటుకు సంబంధించి నిధులు గత సర్పంచుల పదవీ కాలంలోనే మండలాలకు వచ్చాయి,వాటిని అప్పట్లోనే వినియోగించుకున్నాం. తాజాగా వచ్చినవి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించినవి మాత్రమే,వాటిని ఆ సంవత్సర పనులకు మాత్రమే చెల్లించుకోవాల్సి ఉంటుంది.ఈ విషయం తాజా మాజీ ప్రజాప్రతినిధులు అర్థం చేసుకొని సమన్వయం పాటించాలి,మల్టీ పర్పస్ సిబ్బందికి మూడు నుంచి నాలుగు నెలల వేతనాలు చెల్లించాల్సి ఉన్నందున జిల్లా అధికారుల నుండి ఆదేశాలు రావడం జరిగింది.

# గంజాయి,డ్రక్స్ పై ఈగల్ టీమ్ అవగాహన సదస్సు

**- భద్రాద్రి వారధిగా తరలుతున్న గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి-**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన సదస్సులు**





బూర్గంపహాడ్ ప్రజాదర్బార్ మార్చి 12:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గంజాయి,డ్రాక్స్ పై అవగాహన సదస్సును "స్టేట్ ఈగల్ టిమ్" వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రసంగించారు. అనంతరం ఈగల్ టీమ్ డీఎస్పీ శివన్ నాయుడు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు మత్తు పై అవగాహన కల్పించారు. ప్రధానంగా హైదరాబాద్ కు వస్తున్న గంజాయి పెద్ద మొత్తంలో భద్రాద్రి వారధి మీదుగా రకరకాల ఉపాయాలతో చెక్ పోస్టులు దాటి వస్తున్నాయి అని, సమాచారం తెలిసిన ప్రజా ప్రతినిధులు,యువత సమాచారం ఇస్తే లక్షల మంది జీవితాల భవిషత్ కు సహకారుకులు అవుతారు అని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు అని కోరారు. గంజాయి, డ్రక్స్ వంటి మత్తు పదార్థాల పై ప్రతిజ్ఞ చేసి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రసాద్, స్థానిక ఎస్సై మేడా ప్రసాద్,గ్రామ ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదుసింహరాజు తో పాటు ఈగల్ టీం అధికారులు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు,అబ్కారీ శాఖ సిబ్బంది,పోలీస్ శాఖ సిబ్బంది, పలువురు గ్రామ పెద్దలు, పాలకమండలి సభ్యులు, గ్రామ యువత, విద్యార్థినీ,విద్యార్థులు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం ముందస్తు చర్యల్లో కేంద్రం విఫలం

## -- సిపిఎం నాయకుడు పి.గణేష్



నాచారం, మర్చి 12(ప్రజాదర్బార్) యుద్ధ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం నాయకుడు పి.గణేష్ విమర్శించారు. యుద్ధం పేరుతో వంట గ్యాస్ ధరలను పెంచడం సామాన్య ప్రజలపై మరింత భారాన్ని మోపడం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం నాచారం కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి. గణేష్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ పరిస్థితులను కారణంగా చూపుతూ గ్యాస్ 60/గృహ అవసరాలకు,కమర్షియల్ 114/, ధరలను పెంచడం ప్రజలకు అన్యాయమని పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ధరల పెంపుతో ప్రజలపై మరింత భారాన్ని మోపుతోందని విమర్శించారు. వెంటనే వంట గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకొని ప్రజలకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా యుద్ధానికి దిగడం తగదని పి.గణేష్ అన్నారు. యుద్ధాలు సమస్యలకు పరిష్కారం కావని, శాంతి చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. యుద్ధా ల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత నెలకొని నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రభావం సామాన్య ప్రజలపై తీవ్రంగా పడుతోందని పేర్కొన్నారు. ప్రపంచ శాంతి కోసం యుద్ధాలను నిలిపివేసి చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు కార్యక్రమంలో బాలరాజ్, ఎల్లేష్, నర్సింహా, సంజీవ్, పాండు, రాజయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మార్కెట్ యార్డులో చీపురు పట్టిన చైర్మన్..!

## మున్సిపల్ సిబ్బందితో కలిసి మార్కెట్ యార్డులో పరిశుభ్రత కార్యక్రమం

**- ప్రజా పాలన ప్రభుత్వ ప్రణాళిక విజయవంతంగా సాగుతుంది**

**-కంది తిరుపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హుస్నాబాద్**





హుస్నాబాద్ మార్చి 12 ప్రజాదర్బార్:హుస్నాబాద్ మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తన సిబ్బందితో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్రమంలో భాగంగా తన సిబ్బందితో కలిసి చీపురు పట్టి వ్యవసాయ మార్కెట్ యార్డును శుభ్రం చేశారు హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి , కమిషనర్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్లో పరిశుభ్రత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని దీనిలో అందరూ భాగస్వామ్యం కావాలని సమాజ శ్రేయస్సు కోసం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం ఒక ఉద్యమంలా పని చేయాలని అన్నారు.పట్టణ ప్రజలు,మెప్మా రిసోర్స్ పర్సన్స్, సానిటేషన్ సిబ్బంది తో కలిసి మార్కెట్ ను శుభ్రపరచి, చెత్తను డంప్ యార్డ్ కు తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెప్మా ఏడిఎంసి సంతోషి మాత,పర్యావరణ అధికారి రవికుమార్,జవాన్ లు సారయ్య,ప్రభాకర్, మెప్మా రిసోర్స్ పర్సన్స్,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధి పనుల పరిశీలించిన బొంతు శ్రీదేవి



- నాచారం, మార్చి 12(ప్రజాదర్బార్) కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు సుమారు రూ.55 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో, వాటిని గురువారం మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. మార్కెట్ ప్రాంతంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు చేపట్టిన ఈ పనులతో వ్యాపారులు మరియు స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యం కలగనుంది. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు జరుగుతుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ బొంతు శ్రీదేవి యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ.. కుషాయిగూడ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా డివిజన్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోచయ్య గౌడ్,నాగిళ్ళ బాల్ రెడ్డి,బత్తుల శ్రీకాంత్ యాదవ్,మైలారం బాల్ నరసింహ,చిందం బాలనరసింహ,ప్రకాష్ రెడ్డి,క్రాంతి, భాను నేత,ఆకుల బాలరాజు,రామ రెడ్డి,నవనీత రెడ్డి,నిర్మల,మున్నీ, కుషాయిగూడ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్,లక్ష్మీ నారాయణ,ఐత రమేష్,రమేష్ గౌడ్,కృష్ణ, రాజి రెడ్డి,రవి నాయక్,మహేష్, సుధాకర్, రవీందర్,రాములు నాయక్,కరుణాకర్ స్థానిక మార్కెట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బి ఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జై హింద్



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,12, జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్ రింగ్ బస్తి నూరాణి మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమానికి కొలుకుల జైహింద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా నెల రోజుల పాటు అల్లాను కొలుస్తూ ఉపవాసలు చేస్తూ అత్యంత నిష్ఠ తో నిర్వహించే ఉపవాస దీక్షలు, ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో, డివిజన్ మైనార్టీ అధ్యక్షులు ఆజం. నాయకులు, మహమూద్. నవాబ్. ఖలీల్. ఖయ్యూం. కాసిం. మౌలానా. సయ్యద్ సాజిద్. ఇమ్రాన్. ఇబ్రహీం. మోహిన్. తహర్ జావిద్ . మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపూర్‌లో వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్, చెత్త నిర్వహణపై అవగాహన




తంగళ్ళపల్లి, మార్చ్ 12(ప్రజా దర్బార్):ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలో ఫంక్షన్ హాల్ యజమానులు, దుకాణదారులు మరియు ఫ్లవర్ డెకరేషన్ షాప్ యజమానులతో అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సరైన విధంగా నిర్వహించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అధికారులు సూచించారు. అలాగే ప్రతి వ్యాపారి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకుని నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నాల నర్సింహులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వ్యాపారస్తులు గంధం మధు, వేగ్గలం శారదా, మహేందర్ రెడ్డి, వడ్ల శేఖర్, బొడ్డు దినేష్, రేషం మహేందర్, బొడ్డు శ్రీధర్, పొన్నాల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.


## బద్దెనపల్లి గ్రామంలో మేకలు--గొర్రెల అంగడి ప్రారంభం



తంగళ్ళపల్లి, మార్చ్ 12(ప్రజా దర్బార్):రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి మరియు పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో మేకలు, గొర్రెల అంగడి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంచి రోజు కావడంతో గురువారం అంగడిని ప్రారంభించామని తెలిపారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం రోజున ఈ మేకలు, గొర్రెల అంగడి నిర్వహిస్తామని చెప్పారు. మండలంలోని మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మేలురకం గొర్రెలు, మేకలు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల అంజయ్య, సిలివేరి నర్సయ్య, వార్డు సభ్యులు కొల్లాపూరి నరేష్, గుగ్గిళ్ల సంజువు, వరలక్ష్మి, శ్రీనివాస్, బాలలక్ష్మి, కనకరాజు, ఆవునూరి వెంకటరాములు, కొక్కిరాల ఆగం రావు, సూర్యారావు, నక్క భాస్కర్, అంజయ్య, శ్రవణ్, దేవయ్య, కొమురయ్యతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్‌కన్వీనర్ గా బాల్ద అశోక్...

చందానగర్ మార్చ్ 12 ( ప్రజా దర్బార్ ): బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, అఖిల భారత కనీస వేతన సంఘం మాజీ సభ్యులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేపథ్యంతో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసిన బాల్ద అశోక్ బీజేపీ రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ గా నియమితులయినారు. బాల్ద అశోక్ మాట్లాడుతూ సమాజంలో అనేక రంగాలలో ఉన్న ప్రొఫెషనల్స్ కు నరేంద్రమోడీ కేంద్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ను వివరించి పార్టీ లోకి ఆహ్వానిస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రొఫెషనల్స్ ని బిజెపి వైపు అడుగులు వేయించి పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర జాతీయ నాయకత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్




ముత్తారం,మార్చి12(ప్రజాదర్బార్) ముత్తారం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తూటి లచ్చయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించగా,ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ తూటి లచ్చయ్య బీఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని,వారి కుటుంబానికి ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. లచ్చయ్య మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతుపెద్ది కిషన్ రెడ్డి,ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,లక్కారం గ్రామ సర్పంచ్ అత్యే చంద్రమౌళి,మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,ముత్తారం గ్రామశాఖ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అలువోజు రవీందర్,మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య,సీనియర్ నాయకులు మల్యాల శంకర్,కళావేన బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

### ఐఎఫ్టియు తొర్రూరు డివిజన్ నాయకులు తండా సురేష్, బంగారి శ్రీనివాస్




మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) మార్చి 12 (ప్రజాదర్బార్): నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్టియు డివిజన్ నాయకులు తండ సురేష్ బంగారి శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక డివిజన్ కేంద్రంలో న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ డివిజన్ నాయకులు తండ సురేష్. ఐ ఎఫ్ టి యు డివిజన్ నాయకులు బంగారీ శ్రీనివాస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ కార్మికులపై గత ప్రభుత్వం రూపొందించిన రూల్స్ ను రద్దు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ ను అమలు చేయమంటూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర కార్మిక శాఖకు పంపాలని అన్నారు. ఈ క్రమంలో కోడ్స్ లో కార్మికుల వేతనాలు పని పరిస్థితులు జీవన ప్రమాణాలు పెంచే అంశాలు ఈ కోడ్ లలో లేవని మండిపడ్డారు. వేతనాల విషయంలో యాజమాన్యాలది పూర్తి బాధ్యత అని అన్ని రకాల వివాదంశాలపై తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిధన్నారు. ఈ కోడ్ లలో పేర్కొంటున్నాయన్నారు. వేతన కోడు జీవన వ్యాయా సూచికలు ప్రాంతీయ వైవిధ్యాలను పరిగణలోకి తీసుకోలేదు .వేతనాలను నిర్ణయించే అధికారం కేంద్రీకృతం చేస్తుందని... తద్వారా ఏకపక్ష లెవెల్ వేతనం నిర్ణయించబడుతుందని.. .దీనివల్ల కార్మికుల కొనుగోలు శక్తిని జీవన ప్రమాణాలకు తీవ్రమైన విగాథం ఏర్పడుతుందని... వ్యవస్థ కనీస వేతనాల శాస్త్రీయ నిర్ణయాత్మక శక్తిని బలహీనపరుస్తుందని... ఒకవేళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య లేబర్ కోడ్స్ విషయంలో ఏదైనా వివాదం ఏర్పడితే కేంద్రానిదే అంతిమ నిర్ణయం అని ఈ కోడ్స్ స్పష్టం చేశాయన్నారు. మొత్తంగా ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. మార్చి 16వ తారీఖున జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ వద్ద ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ నెల 23వ తారీఖున చలో సెంట్రల్ లేబర్ కమిషనర్ రేటు ముందు ధర్నా నిర్వహించాలని అన్నారు. అంతేకాకుండా కార్మికులు సమాన పనికి సమానమైన వేతనం సాధించే వరకు కార్మికుల వెంట అనేక పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు యాకయ్య, మల్లయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా వంగ రాజేశ్వర్ రెడ్డి -- సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి





సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 12 (ప్రజాదర్బార్) : సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రైతులు తమ పంట పొలాలు ఎండిపోతున్న నేపథ్యంలో వెంకయ్యచేరువును నింపి పంటలను కాపాడాలని ఎన్నారై వంగ రాజేశ్వర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. రంగనాయకసాగర్ ఎడమ కాలువ తమ పొలాల గుండా సుమారు 10 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్నప్పటికీ తమకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందని రైతులు తెలిపారు. అలాగే మల్లన్నసాగర్ ఆర్ 3 కాలువ పనులు మధ్యలోనే ఆగిపోయాయని, వాటిని పూర్తి చేసి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే సంబంధిత ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అందరం కలిసి కృషి చేయాలని, రైతుల విషయంలో ఎలాంటి రాజకీయ కక్షలు లేకుండా సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని, రాస్తారోకో చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి రైతుల సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, అవసరమైతే రైతులకు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం కూడా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒగ్గు రాజేష్, పుల్లూరు ఆలయ కమిటీ చైర్మన్ పుల్లూరి కనకయ్య, దేశెట్టి తిరుపతి, వార్డు సభ్యులు యోగి, వైనాష్ యాదవ్, కుంచం నాగరాజు, మొలుగు ప్రవీణ్,బొందని శ్రీకాంత్, బొంగు రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## రంజాన్ “తోఫా” పంపిణీ
## పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలి

### ఎక్బాల్ ఫౌండేషన్ చైర్మన్ ఎక్బాల్



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి12(ప్రజాదర్బార్)రంజాన్ పండుగ వేళ ఎవ్వరు కూడా ఇబ్బందులు పడవద్దని,రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఎక్బాల్ ఫౌండేషన్ చైర్మన్ ఎక్బాల్ అన్నారు. గత 8 ఏళ్లుగా రంజాన్ పండుగ కు ముందు వికారాబాద్ జిల్లాలోని ప్రజలకు రంజాన్ తోఫా లను పంపిణీ చేస్తున్నారు. అదే విధంగా గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శివారెడ్డి పెట్ లోని ఆయన నివాసం వద్ద దాదాపు 2000 రంజాన్ తోపా లను పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అల్లా తమకు ఇచ్చిన దానిలో ఎంతో కొంత పేదల కోసం ఖర్చు పెట్టాలనే ఉదేశ్యంతో తోపాలను అందిస్తున్నామని చెప్పారు. ముస్లిం సోదరులకు ముందుగానే రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగకు అవసరం అయ్యిన ప్రతి వస్తువు తోఫాలో సమకూర్చమని అన్నారు. ఇలా ప్రతి సంవత్సరం రంజాన్ తోపా లు పంపిణీ చేస్తామని అన్నారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ఎక్బాల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని అన్నారు. ఇప్పటికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు చేశామని,ఇక ముందు ఇంకా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ షబ్బీర్ ,నాయకులు తదితరులు ఉన్నారు.

## తంగళ్లపల్లిలో టాటా ఏఐజి ఇన్స్యూరెన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం



తంగళ్ళపల్లి, మార్చ్ 12(ప్రజా దర్బార్):రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో టాటా ఏఐజి ఇన్స్యూరెన్స్ నూతన బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంగళ్లపల్లి మండల ప్రజలు టాటా ఏఐజి ఇన్స్యూరెన్స్‌లో చేరి తమ భవిష్యత్తును భద్రపరుచుకోవాలని, తమ కలలను నిజం చేసుకునేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎం వివేక్ ఆనంద్, ఏఎస్ఎమ్ రాజ్ కుమార్, సిఎస్ఎం సతీష్, సీనియర్ సూపర్ అసోసియేట్ కట్ట విద్యాసాగర్, తంగళ్లపల్లి బ్రాంచ్ మేనేజర్ పులి సతీష్, సత్యం రెడ్డి, సునీల్, అశోక్, చాంద్ పాషా, రంజిత్, సాయి, కృష్ణ, ఆసిఫ్, రాజు, సతీష్, సాయి కృష్ణ, జగన్మోహన్, శ్రీనివాస్, అరుణ్, రాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నల్లబెల్లి (ప్రజాదర్బార్)12 మార్చి : మండలంలోని శనిగరం గ్రామంలో ఎస్ సి సాబ్ ప్లాన్ నిధులను సిసి రోడ్డు నిర్మాణం కొరకు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మంజూరు చేయగా నల్లబెల్లి మండలం అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్, మండల నాయకులు మునెందర్, ఇంద్ర రెడ్డి, బత్తిని మహేష్, కృష్ణ, బోయిని రాజు, వడ్లురి రమేష్, గోపి, రాజు, సదయ్య తదితరులు పాల్గొన్నారు

## సమాజ సేవకుడు ఘన సన్మానం



నర్సంపేట (ప్రజాదర్బార్)12 మార్చి : పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ ను ఆయన జన్మదినంను పురస్కరించుకొని హన్మకొండలోని అసుంత భవన్ లో ఎఫ్.ఏం.ఏం. సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ చేతుల మీదుగా బెజ్జంకి ప్రభాకర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ శ్యాంసుందర్ మాట్లాడుతూ బాలల సమగ్ర పరిరక్షణకు, బాలల సమస్యల పరిష్కారం కొరకు నిరంతర సేవలు అందిస్తున్న బెజ్జంకి ప్రభాకర్ ను ఈ సందర్భంగా సన్మానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ బాలలు దేవుని ప్రతి రూపాలని అభం శుభం తెలియని బాలలకు సేవలు చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఏం.ఏం. సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, భత్తుల దీప కరుణ, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, వెంకట్రాం నర్సయ్య, మాధవి, శ్వేత పాల్గొన్నారు.

## ఘనంగా కాటం వెంకటేశం జన్మదిన వేడుకలు



చిట్యాల మార్చి 12 (ప్రజాదర్బార్) చిట్యాల మండలం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పెద్ద కాపర్తి గ్రామ సర్పంచ్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాటశీ వెంకటేశం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం క్యాంపు కార్యాలయం వద్ద వెంకటేశంను శాలువాతో సన్మానించి కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్, బొంగు చెరువు సర్పంచ్ కట్ట ఆశయ్య,వార్డు సభ్యులు కుర్రు యాదయ్య సాగర్ల నాగరాజు అరగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ లో వడగళ్ళ తో కూడిన భారీ వర్షాలు-వాతావరణ శాఖ



కొత్తూరు, మార్చి 12 (ప్రజా దర్బార్): తెలంగాణ రాష్ట్రంలో వడగళ్ళ తో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ గురువారం ప్రచారమాధ్యమాల ద్వారా హెచ్చరికలు చేసింది. ఈ నెల 16 నుంచి 23 వరకు రాష్ట్రం లోని కరీంనగర్, నల్గొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో వడగళ్ళ తో పాటు అతి భారీ వర్షాలు కురిసే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఆయా జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి అత్యవసర పరిస్థితులలో బయటకు వెళ్లాలని సూచించారు. ప్రధానంగా ఈ వడగళ్ళ తో కూడిన వర్షాలు మామిడి, మక్కజొన్న, కాయగూరల పంటల నష్టం సంబవించే ప్రమాదం ఉందని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## శంకర్మా పల్లి ర్కెట్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

చేవెళ్ల, మార్చి 12(ప్రజాదర్బార్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా బల్క్ వేస్ట్ జనరేటర్లు అయిన హోటళ్లు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులకు తమ వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను అక్కడికక్కడే ఆన్‌సైట్ కంపోస్టింగ్ విధానంలో నిర్వహించాలని అధికారులు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పురపాలక సంఘం కమిషనర్ తెలిపారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలి

**- గ్రామాలు, మున్సిపాలిటీ డివిజన్ల అభివృద్ధినే ధ్యేయంగా సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ముందుకు సాగాలి- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ పై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సును ప్రారంభంలిపాల్గొన్న పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**




వరంగల్ ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి12: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమం పై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాలను ఆలపించారు. లిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ కార్యక్రమంపై నూతనంగా ఎన్నికైన సర్పంచులకు, కౌన్సిలర్లకు, అదేవిధంగా జిడబ్ల్యూఎంసి పరిధిలోని కార్పొరేటర్లకు అవగాహన కార్యక్రమం గ్రామాలు డివిజన్ల అభివృద్ధికి చాలా ఉపయోగమైనది విలువైనదని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటే గ్రామాలు, డివిజన్ లు దీని ద్వారా చాలా లబ్ధి పొందే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే మర్చిపోకుండా ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. గ్రామాలు, డివిజన్లలోని పూర్వ విద్యార్థులు, ఎన్నారైలు గ్రామ అభివృద్ధికి డివిజన్ల అభివృద్ధికి తోడ్పాటు, భాగస్వామ్యం కోసం ప్రజా ప్రతినిధులు సంప్రదించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. హనుమకొండ జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కువ నిధులు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో గ్రామాలు, డివిజన్ల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులుగా ముందుకు వెళ్దామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడొద్దని ప్రజాప్రతినిధులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తమ తమ గ్రామాలు, డివిజన్లు అభివృద్ధినే ధ్యేయంగా ప్రజా ప్రతినిధులు ముందుకు సాగాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి కార్యక్రమం దోహదపడుతుందన్నారు. సర్పంచులు, కౌన్సిలర్లు సమర్ధవంతంగా విధుల నిర్వర్తించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి అత్యంత చేరువ అయ్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు రెవెన్యూ పెంచుకునే విధంగా . అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలి. సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం అత్యధిక నిధులు ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. లిఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచ్, కౌన్సిలర్లతో పాటు జి డబ్ల్యు ఎం సి కార్పొరేటర్లకు 99 రోజుల కార్యాచరణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో పది అంశాలతో 99 రోజుల కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఇది మొదటి శిక్షణ కార్యక్రమం అని పేర్కొన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో ప్రజా ప్రతినిధులు ముందుకు నడపాలన్నారు. గ్రామపంచాయతీలను ఆదర్శంగా సర్పంచులు తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మహిళా సర్పంచులు మిగతా మహిళలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు . గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రకృతి వనాలు బాగుండాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు బాగుండాలన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి సర్పంచులు విజన్ ఇవ్వాలన్నారు.. గ్రామ పంచాయతీలకు రెవెన్యూ పెంచుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ నిధుల పైనే ఆధారపడకుండా గ్రామపంచాయతీలు సొంత ఆదాయ వనరులను పెంచుకునే విధంగా సర్పంచులు కృషి చేయాలన్నారు. గ్రామపంచాయతీలకు ముఖ్య ఆదాయ వనరు భవన నిర్మాణ అనుమతులు, ఇంటి పన్నులేనని, వాటిని గ్రామపంచాయతీ వసూలు చేసే విధంగా కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డి ఆర్ డి వో మేన శ్రీను, పలువురు డి ఎల్ పి ఓ లు, ఇతర అధికారులు 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం పై సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, అయా డివిజన్ల కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఎండి అజీజ్ ఖాన్, పరకాల మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, జడ్పీ సీఈవో శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని ఆయా గ్రామాల సర్పంచులు, పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు, జిడబ్ల్యుఎంసి కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలి:కలెక్టర్ నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

తంగళ్లపల్లి, మార్చి – 12, ప్రజాదర్బార్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్లజపీహెచ్ సీ ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువుపై ఆరా తీశారు. రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు



నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు. ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక శిక్షణకు కల్లూరు మండలం సర్పంచులు, అధికారులు

ప్రజా దర్బార్ కల్లూరు మార్చి 12 :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా అభివృద్ధి అన్ని గ్రామాలకు చేరుయ్యే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అందులో ప్రజల సమస్యలు పరిష్కారం, సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడడానికి మార్గాలు ఉంటాయని, అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రభుత్వ అభివృద్ధి ప్రజల కి అర్థమయ్యే విధంగా చేయాలని ముఖ్య ఉద్దేశమగా, ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథులుగా రెవెన శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయి దయానంద్, కలెక్టర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగాకల్లూరు మండల కేంద్రం నుండి మండల అధికారి డి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కల్లూరు మండలానికి చెందిన నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు,




కల్లూరు మున్సిపాలిటీ ఛైర్మన్, వార్డు కౌన్సిలర్లు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## పిల్లాయిపల్లి కాల్వ ద్వారా కుంటలకు నీటి తరలింపు పనులు ప్రారంభం



చౌటుప్పల్ మార్చ్ 12 (ప్రజా దర్బార్ ) మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం దివిస్ పరిశ్రమ లింగోజీగూడెం గారి సౌజన్యం తో పిల్లయపల్లి కాలువ నుండి పైపు లైను వేసి లిఫ్ట్ ద్వారా లోద్ది కుంట, గంగ దేవి కుంట లను నీటి తో నింపే పనులను కాలువ కమిటీ అధ్యక్షులు మరియు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్ర సేన రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినారు.

ఈ సందర్భంగా కాలువ సాధన కమిటీ నుండి రైతులందరమూ కలిసి గౌరవ మునుగోడు శాసన సభ్యులను కలిసిన వెంటనే ఎశ్రీఖ గారు స్థానిక దివిస్ పరిశ్రమ యాజమాన్యం తో మాట్లాడి వారి జూ= నిధుల తో లిఫ్ట్ మంజూరు చేయించి ఈ ప్రాంత రైతుల బీడు భూములను సాగు భూములుగా మార్చే భాగ్యం కల్పించిన ఎశ్రీఖ గారికి లక్కారం గ్రామ రైతుల తరపున కృతజ్ఞతలు తెలియ జేశారు మరియు ఎశ్రీఖ గారు ఒక్కమాట చెప్పగానే వెంటనే స్పందించి కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్ కింద ఒక కోటి ఆరు లక్షల నిధులను లిఫ్ట్ స్కీమ్ కు మంజూరు చేసిన దివిస్ పరిశ్రమ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దివిస్ పరిశ్రమ జూ= విభాగం ప్రతినిధి గోపి గారు,స్థానిక 08 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బద్రి గాలయ్య, మాజీ ఎంపీటీసీ కాసార్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, గ్రామ పెద్దలు దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి, గుండె బోయిన నర్సింహా యాదవ్, సూరకంటి మధుసూదన్ రెడ్డి, ఆకుల తిరుమల్ రెడ్డి, మునుకుంట్ల మల్లేశం గౌడ్, రాసాల ఐలయ్య, మునుకుంట్ల యాదయ్య గౌడ్, గంటిల యాదయ్య, తోటకూర రాములు యాదవ్, గోపన బోయిన పెద్ద పెంటయ్య, తోటకూర జంగయ్య, సూరకంటి రాఘవ రెడ్డి, పాశం రాజేష్,ఆకుల యాదిరెడ్డి, రాసాల రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు పారదర్శక పాలనను అందించాలి:ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




తాండూర్ మార్చి 12 (ప్రజా దర్బార్ ) ప్రజా ప్రతినిధులు పారదర్శకమైన బాధ్యతాయుత పాలనను అందించాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ పట్టణంలోని నర్సింగ్ గౌలీకార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణా ళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు చేసి గ్రామాలు, పట్టణాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని నూతన ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తీవారి,ఎస్పీ స్నేహ మెహ్రా, తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైల్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



అల్వాల్, మార్చి 12: అల్వాల్ సర్కిల్ తుర్కపల్లి డివిజన్ పరిధి హకీంపేట్ సమీపంలోని రైల్ నగర్ కాలనీ సబ్ లేన్లలో రూ. 28 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అభివృద్ధి పనులను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధికి దిక్సూచి

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్






వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి 12(ప్రజాదర్బార్) ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక ఎంతగానో దోహదపడుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ లకు శిక్షణ మరియు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన నూతన సర్పంచ్ లు మరియు పురపాలక సంఘం ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లకు స్పీకర్ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో, దేశంలో పెద్ద స్థాయికి ఎదిగిన ప్రజాప్రతినిధులు ఎక్కువ మంది సర్పంచ్ లుగా, కౌన్సిలర్లు గా రాజకీయ జీవితం ప్రారంభించిన వారేనని, నేను కూడా ఎంపీటీసీ గా రాజకీయ జీవితం ప్రారంభించి ఎంపీపీగా తదుపరి శాసనసభ్యునిగా, మంత్రిగా, ఇప్పుడు రాష్ట్రంలో శాసన వ్యవస్థలో అత్యంత ఉన్నతమైన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్నానని తెపుతూ...కింది స్థాయి నుండి వచ్చిన ప్రజాప్రతినిధులకు సామాజిక అంశాలు, పేదలకు అందించాల్సిన సేవలపై ఎక్కువ అవగాహన ఉంటుందని ఆయన అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉంటుందని, ఇక్కడ ఎన్నికైన సర్పంచ్ లు, చైర్మన్లు, కౌన్సిలర్లలో ఎక్కువ మంది కొత్తవారే కాబట్టి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మీ విధులు, మీరు చేయవలసిన పనులపై మీకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని తద్వారా మీరు ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలను అందించగలుగుతారని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు రెండు కళ్ళ లాంటి వారు, అదేవిధంగా బండికి రెండు చక్రాల లాంటి వారని కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు . పథకాలు సమర్ధవంతంగా ప్రజలకు అందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని స్పీకర్ సూచించారు. ఇప్పుడు గెలిచిన సర్పంచ్ లు, చైర్మన్లు, వార్డుల సభ్యులు అదృష్టవంతులు, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన నడుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజారంజక పరిపాలన జరుగుతున్నదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇప్పుడు పదవిలో ఉన్న మీ ద్వారా అమలవుతాయి కాబట్టి మీకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారుముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ళు, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, డ్వాక్రా మహిళలకు ఉచిత రుణాలు వంటి సంక్షేమ పథకాల అమలు గురించి అందరికీ అవగాహన కలిగించి అర్హులైన వారందరికీ అందే విదంగా పనిచేయాలని ఆయన తెలిపారు. తులం బంగారం, మహిళలకు ఆర్థిక భరోసా, పెన్షన్ల డబ్బులు పెంచడం వంటి వాటి గురించి మిమ్మల్ని ప్రజలు అడిగినప్పుడు మీరు వారికి అర్థమయ్యే విదంగా గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు, ఆర్థిక విధ్వంసం, ఇప్పుడు నెలకు 6500 కోట్ల రూపాయలు మిత్తి కడుతున్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని, ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే త్వరలోనే ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. వేలు, లక్షల మందిలో ఒక్కరికి ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం వస్తుంది, మీకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల మనసులో నాటుకుపోయే విదంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరూ కలిసి సమిష్టిగా గ్రామాలను, వార్డులను అభివృద్ధి చేసుకోవాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి, స్పీకర్ వంటి ఉన్నత స్థానాలలో ఉన్నామని నిధులు మంజూరు చేయించే బాధ్యత మా దని సమర్ధవంతంగా ఖర్చు చేసే బాధ్యత ప్రజా ప్రతినిధులదని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రనిధుల భాగస్వామ్యం, సహకారం అవసరమన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేవిధంగా కృషి చేస్తామన్నారు. గ్రామ సభల్లో ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు. తాండూర్ శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవచేయడం అదృష్టంగా భావించాలన్నారు. 99 రోజులుగా నిర్వహించే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు జవాబుదారీ తనంతో పనిచేయాలని కోరారు. జిల్లా ఎస్పీ స్నేహమేహర, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జడ్పీ సీఈవో సుధీర్, డి మంగిలాల్, ఆర్డీవో వాసు చంద్ర, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లు గడ్డం అనన్య, పట్లోళ్ల నీరజ, రజిత లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దవాగు డంపింగ్ యార్డ్‌గా మారినా..?

అయిజ మార్చి 12 ( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా,అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజాపాలనలో భాగం గా '99 రోజుల ప్రణాళికలో నూతన పాలకవర్గం మంచి గాపనిచేయాలనిఅన్నారు. మున్సిపల్ చైర్మన్ సీఎం. సు రేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, కమిషనర్ సైదులు మొదలైన అధికారులు ము న్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచి, అభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. కానీ కొందరు స్వార్థపరులు పెద్దవాగులో చెత్త, చెదారం, ప్లాస్టి క్, పేపర్లు పారవేస్తూ దాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చా రు. దీనివల్ల వాతావ రణ కాలుష్యం పెరిగి, పెద్దవాగు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు ఆటో లకు మైకులు పెట్టి పలుమార్లు హెచ్చరిం చినా, కొంత మంది బాధ్యతగా ఉండ కుండా అయిజ మున్సిపా లిటీ నిబ్రష్టి పట్టిస్తున్నారని. ప్రజలు అంటున్నారు, ఇలా కొనసాగితే పెద్దవాగు కనుమరు గయ్యే అవకాశం గా ఉంటూ అభివృద్ధి మారదు. మున్సిపాలిటీని పరిశు భ్రంగా ఉంచడం అందరి బాధ్యత. నూతన పాలకవర్గం చెప్పినట్టు అధికారులు త్వరగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలిఅని అన్నారు.



## అభివృద్ధి సంక్షేమంపై ఫోటో ఎగ్జిబిషన్ వీక్షించిన కలెక్టర్..జిల్లా అధికారులు....



మెదక్ ప్రతినిధి, మార్చి 12:( ప్రజా దర్బార్ ) అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఎగ్జిబిషన్ వీక్షించిన జిల్లా కలెక్టర్, ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డి .వి శ్రీనివాసరావు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ కే రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబు, డిపిఆర్ఓ సిబ్బందితో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ , జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ రామచంద్ర రాజు,ఏపీఆర్ఓ బాబు, ఫోటోగ్రాఫర్ ప్రదీప్ ను, సమాచార శాఖ సిబ్బంది నీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, నోడల్ అధికారి శ్రీనివాస్ , సంబంధించిన ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఆధునిక లిమ్స్ హాస్పిటల్ ప్రారంభం

### - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఘన ఉద్ఘాటన- ప్రజలకు నాణ్యమైన, అందుబాటు ధరల వైద్య సేవలు అందించాలని సూచన




శంషాబాద్ మార్చి 12 ( ప్రజాదర్బార్):–రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో అత్యాధునిక సదుపాయాలతో నూతనంగా ఏర్పాటైన లిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఆసుపత్రి యజమాని డాక్టర్ రామరాజు ఆహ్వానంతో పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య రంగ ప్రముఖులు ఈ వేడుకకు తరలివచ్చారు. ప్రారంభోత్సవం అనంతరం ప్రజాప్రతినిధులు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య సదుపాయాలను, పరికరాలను స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రి యాజమాన్యం వీరందరినీ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రైవేట్ ఆసుపత్రులు కూడా కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో చికిత్స అందేలా ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ శంషాబాద్ ప్రాంతంలో లిమ్స్ హాస్పిటల్ ప్రారంభం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులతో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పేద ప్రజలకు కూడా సరసమైన ధరల్లో చికిత్స అందేలా ఆసుపత్రి నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది ప్రజాప్రతినిధులు, హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. లిమ్స్ హాస్పిటల్ శంషాబాద్ ప్రాంతంలో ఆరోగ్య సేవల్లో కొత్త దిశానిర్దేశం చేస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

## భూపాలపల్లి లో లిఫ్ట్ ప్రమాదంలో జర్నలిస్టులకు గాయాలు

### - జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలింపు- గాయాలైన జర్నలిస్టులను పరామర్శించిన ఎమ్మెల్యే





భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 12. జయశంకర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కన్వెన్షన్ హాల్‌లో గురువారం లిఫ్ట్ ప్రమాదంలో పలువురు జర్నలిస్టులు గాయపడ్డారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అలాగే నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లకు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ రోడ్డులోని శ్రీనివాస కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వచ్చిన జర్నలిస్టులు ముగిసిన అనంతరం కిందికి దిగే క్రమంలో కన్వెన్షన్ హాల్‌లోని లిఫ్ట్ ఎక్కారు. అయితే లిఫ్ట్ ప్రారంభమైన కొద్దిసేపటికే దానికి ఉన్న చైన్ తెగిపోవడంతో అందులో ఉన్న జర్నలిస్టులు ఒక్కసారిగా కిందపడిపోయారు. ఈ ప్రమాద ఘటనలో జర్నలిస్టులు ఎడ్ల సంతోష్ ,పావుశెట్టి. శ్రీనివాస్, బండారి రాజు,తాళ్ళపల్లి వెంకట సమ్మయ్య, సామల శ్రీనివాస్ లకు గాయాలుఅయ్యాయి. కాగా వెంటనే మున్సిపల్ చైర్మన్ బుర్ర .కొమురయ్య , స్థానికులు స్పందించి వారిని జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అనంతరం గాయపడిన జర్నలిస్టులను ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఇదిలా ఉండగా తాత్కాలికంగా నిర్మించిన కట్టడాల్లో సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు ,జర్నలిస్టు లు డిమాండ్ చేశారు.

## సూర్యాపేట జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా చెరుకు శ్రీనివాస్ నియామకం



సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి: సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం వినియోగదారుల సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోనైనది. సూర్యాపేట జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా చెరుకు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సైదా, ఉపాధ్యక్షులుగా మారబోయిన నరేష్ కుమార్, కోశాధికారిగా బూషిపల్లి కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పందిరి యల్లారెడ్డి, బయ్యారపు రవీందర్ లను ఎన్నుకుగా కమిటీ సభ్యులు అందరూ కలిసి గౌరవ అధ్యక్షులుగా కొల్లేటి రాములు సలహాదారులుగా దేవులపల్లి ప్రేమ్ సాగర్, ఆకునూరు పాండురంగారావు లను ఎన్నుకున్నారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ నివాసంలో జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ మాట్లాడుతూ వినియోగదారుల సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని మండల స్థాయిలో వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడానికి, వినియోగదారుల సంఘాలలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి నూతన సంఘాల ఏర్పాటు మరియు వినియోగదారులకు నాణ్యమైన వస్తు సేవలందెలా నూతన కమిటీ పాటుపడుతుందన్నారు.

## ఎస్సై ని సత్కరించిన జిల్లా మహిళ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు దోసపాటి



ప్రజా దర్బార్ కల్లూరు మార్చి 12 మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను గౌరవించే సందర్భంలో పురస్కరించుకొని నేడు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షులు దోసపాటి. సంధ్యారాణి ఆధ్వర్యంలో కల్లూరు ఎస్సై డి హరితని, సభ్యులతో కలసి సన్మానించటం జరిగింది. ఆమె మాట్లాడుతూ మన నియోజకవర్గానికి మహిళా ఎమ్మెల్యే, కల్లూరు, పెనుబల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్గా మహిళ ఉండటం, మన కల్లూరు మండలానికి స్టేషన్కు కూడా మహిళ అవడం గమనార్హం, దీన్ని చూస్తున్న సందర్భంలో మహిళలలకు ఈ సమాజంలో దక్కుతున్న గౌరవం ఇదే అని, అలాగే అధికారంలో గాని, అధికారిక గాని, ఆర్థిక రంగాల్లో కానీ మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల పుల్లారావు,లక్ష్మి,పద్మప్రియ, దోసపాటి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఆమనగల్ మండలంలో ప్రజా పాలన కార్యక్రమాల్లో ప్రగతి ప్రణాళిక





ఆమనగల్ ప్రతినిధి మార్చి 12 ప్రజా దర్బార్. ఆమనగల్ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామ ప్రాంతాల్లో చేసే కార్యక్రమంలో ఏ కార్యక్రమాలు చేస్తున్నారు ఎవరికి తెలియడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు సంబంధిత అధికారులు ఏ గ్రామంలో ఏ అంశాల మీద పర్యవేక్షణ చేస్తున్నారు కార్యక్రమాలు మాత్రపు నిర్ణయాలు సంబంధిత అధికారులు ప్రభుత్వ కార్యాలయంలో ఎవరు లేకపోవడం గ్రామాల్లో ఏ కార్యక్రమాలు చేయకపోవడం ప్రజలు 99 రోజులు ప్రభుత్వం అనుకున్న రీతిలో పనులు చేయడం లేదని గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు వివిధ శాఖల పనుల విధానం ఏ కార్యక్రమం చేస్తున్నారు సంబంధిత ఆయా శాఖ అధికారులు నామమాత్ర విధులు నిర్వహిస్తూ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు అనుకున్న ప్రకారం ప్రభుత్వ నిర్ణయాలు సంబంధిత అధికారులు చేయకపోవడం వలన ప్రభుత్వాలు ప్రజలకు అసమర్థతగా పేరు నిర్వహించడం జరుగుతుందని గ్రామాల్లో కార్యక్రమాలు చేస్తున్నారు సమ్మంచాధికారిగాను ప్రజా ప్రతినిధులుగానే మత్తు కైనా గ్రామాల్లో కనిపించడం లేదప్రజలు. ఆరోపిస్తున్నారు

# "ఆర్జీయూకేటీ బాసరలో 10వ బెటాలియన్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్"





ముధోల్, మార్చ్ 12(ప్రజా దర్బార్): నిర్మల్ జిల్లా బాసరలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో గురువారం 10వ బెటాలియన్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో భారీ మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని ఎలా తగ్గించాలో విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ?అవగాహన కల్పించిన కమాండర్ మన్మోహన్ యాదవ్ ఈ కార్యక్రమానికి కమాండర్ మన్మోహన్ యాదవ్ నాయకత్వం వహించారు. ఆయన తన బృందంతో కలిసి వివిధ రకాల ప్రకృతి వైపరీత్యాలు (భూకంపాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు) ఎదురైనప్పుడు అనుసరించాల్సిన రక్షణ పద్ధతులను ప్రత్యక్షంగా చేసి చూపారు. ముఖ్యంగా: ఆపద సమయంలో తక్షణమే స్పందించే తీరు. ప్రథమ చికిత్స అందించే విధానం. అందుబాటులో ఉన్న వనరులతో ప్రాణాలను కాపాడుకోవడంపై విద్యార్థులకు వివరించారు. అధికారుల అభినందనలు ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ మరియు ఓఎస్డీ ప్రొఫెసర్ ఈ. మురళి దర్శన్ ఈ కార్యక్రమంలో పాల్గొని డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం చేసిన ప్రదర్శనను ప్రశంసించారు. 'విద్యార్థులు చదువుతో పాటు ఇటువంటి విపత్తు నిర్వహణ నైపుణ్యాలను కలిగి ఉండటం చాలా అవసరం. కమాండర్ మన్మోహన్ యాదవ్ బృందం అందించిన శిక్షణ అత్యంత అభినందనీయం," అని వి.సి. ప్రొఫెసర్ గోవర్ధన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ ఎస్. విఠల్, శీలం శేఖర్, డాక్టర్ బి శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు పాల్గొని విపత్తు సమయాల్లో పాటించాల్సిన జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజాదర్బార్ వార్తకు స్పందన..!

# బురుజు స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం అనే వార్తకు స్పందించిన అఖిలపక్షం నాయకులు.

## - బురుజు స్థలం అక్రమిస్తే చరిత్ర కనుమరుగవుతుంది.-మేదర సంఘ కమ్యూనిటీ హాల్ కు ప్రభుత్వం భూమి కేటాయించాలి



హుస్నాబాద్ మార్చి 12 ప్రజాదర్బార్ హుస్నాబాద్ పట్టణంలో ఉన్నటువంటి బురుజు స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని వార్తను ప్రజా దర్బార్ పత్రిక గురువారం ప్రచురించింది ఈ వార్తకు స్పందించిన అఖిలపక్షం నాయకులు గురువారం బురుజు పరిసర ప్రాంతాల స్థలాన్ని పరిశీలించి రెవెన్యూ అధికారులతో మాట్లాడడం జరిగిందని వారు తెలిపారు.హుస్నాబాద్ పట్టణంలో శివాజీ నగర్ లో ఉన్న బురుజు స్థలంలో మేదర సంఘం కమిటీ హాల్ నిర్మించుకునేందుకు 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు తెలుస్తుంది. ఇట్టి మేదర సంఘం కు అక్కడ కమిటీ హాల్ కట్టుకున్న చాలా ఇరుకుగా ఉండే పరిస్థితి ఉంటుందని, అదేవిధంగా హుస్నాబాద్ పట్టణం కు సంబంధించి మైసమ్మ తల్లి ఆ బురుజు వద్ద ఉంటుంది. గ్రామపంచాయతీ ఏర్పడ్డ నుండి ఇప్పటివరకు ఊరు చల్లగా ఉండటానికి కారణం మైసమ్మ తల్లి మరియు పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, అయితే ఇక్కడ సమస్య ఏమిటంటే బురుజు పక్కకు మేదర సంఘం భవనం నిర్మిస్తే అక్కడ మనం ప్రతి దసరాకు ఊరు బాగుండాలని జంతుబలి కార్యక్రమం ఉంటుంది. ఇక అక్కడ స్థలం ఉండదని. ఇటువంటి నేపథ్యం ఉన్నది కాబట్టి మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణం బాగుండాలి అని కోరుకుంటే, వెంటనే ఐదు గంటల భూమి మేదర సంఘం కు హుస్నాబాద్ పట్టణ పరిధిలో చూపించి అక్కడ నిర్మించుకునే విధంగా కృషి చేయాలని అఖిలపక్ష పార్టీలు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు.పార్టీలకతీతంగా అందరు నాయకులు సమిష్టిగా కలిసి కృషి చేస్తే ఊరుకు బాగు చేసినవారు అవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలేని శంకర్ రెడ్డి, బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, రైతు సంఘం నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ ను విజ్ఞప్తి చేశారు. జరిగింది.బురుజు స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తే చరిత్ర కనుమరుగయ్యే ప్రమాదం ఉందని అన్నారు.

# మానవసేవయే మాధవ సేవ


## - జర్నలిస్టు రామాంజనేయులు ఆధ్వర్యంలో గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు దాతల సహకారంతో షెడ్డు ఏర్పాటు




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 12( ప్రజా దర్బార్): గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు దాతల సహకారంతో మానవసేవయే మాధవసేవ గ్రూపు నుండి జర్నలిస్టు రామాంజనే యులు ఆధ్వర్యంలో షెడ్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న తరుణంలో గమనించి దాతల సహకారంతో ప్రయాణి కులు నిలువ నీడన ఉండేందుకు షెడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా ఎండా కాలం కార ణంగా దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని కూడా ఏర్పా టు చేసే విధంగా జర్నలిస్టు రా మాంజనేయులు తెలిపారు. షెడ్డు ఏర్పాటుకు సహకరించిన దాతలు బంగి రాజేష్ సాఫ్ట్వేర్ ఎంప్లాయ్ గద్వాల 360 న్యూస్ గ్రూప్, బండ ల పాండు 34వ, వార్డు మాజీ కౌన్సి లర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు. బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యు లు బం డల వెంకట్ రాములు మాట్లాడు తూ.. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జర్నలిస్టు రామాంజనే యులు మంచి నిర్ణయం తీసుకున్నారనిగద్వాల జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో మరియు కృష్ణవేణి చౌక్ అలాగే ఇతర చోట్ల ప్రయా ణికులు నిలబడే చోటును ఎంపిక చేసినట్లయితే తన వంతు సహాయ సహకారాలు అందించి షెడ్డు ఏర్పా టుకు కృషి చేస్తానని బండల వెంక ట రాములు తెలిపారన్నారు. 37వ,వార్డు కౌన్సిలర్ మంజురాణి కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టు రామాంజనేయులు ఇంకా ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్ర మాలు మరెన్నో చేయాలని వారు తెలిపారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వినోద్ కుమార్




కుల్కచర్ల, మార్చి 12(ప్రజాదర్బార్) వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని తుపాకుల తండాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత మరియు మెనూ ప్రకారం వంట జరుగుతుందా అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి, వంట సిబ్బందితో మాట్లాడి విద్యార్థులకు శుభ్రంగా, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకర మని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు నవనీత, పంచాయతీ కార్యదర్శి దేవ్ సింగ్, అంగన్వాడీ టీచర్ మంగ్లీ, గ్రామ యువ నాయకుడు చందర్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ అభివృద్ధే లక్ష్యం

## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి12(ప్రజాదర్బార్) వికారాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్,వికారాబాద్ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కోత్రేపల్లి లో తెలంగాణ రాష్ట్ర దక్షిణ మండల విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్టోర్స్ కు శంకుస్థాపన చేశారు.అలాగే వికారాబాద్ మండలంలోని జైదుపల్లి గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....వికారాబాద్ దిశ మారుస్తామని అన్నారు.ఇప్పటికే వికారాబాద్ అభివృద్ధి కోసం భారీగా నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇంకా అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నిధులు తెస్తామని అన్నారు.వికారాబాద్ లో రోడ్డు వ్యవస్థ మెరుగు పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి, కోత్రేపల్లి కౌన్సిలర్ స్రవంతి శ్యామ్ రెడ్డి ,జైదుపల్లి సర్పంచ్ మౌనిక శ్రీకాంత్ రెడ్డి ,పట్టణ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ యాదగిరి,గొట్టిముక్కల సర్పంచులు సంగీత లింగమయ్య,ద్యాచారం సర్పంచ్ అరుణ బస్వరాజ్,సీనియర్ నాయకులు జఫార్,శివయ్య,వేమరెడ్డి,రామచంద్ర రెడ్డి,చిగుళ్ల పల్లి రమేష్ ,విద్యుత్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘోర అగ్నిప్రమాదం..

## మూడు ఇళ్లు,రెండు పశువుల కొట్టాలు దగ్ధం..



ప్రజాదర్భార్, నేరడిగొండ, మార్చి 12:నేరడిగొండ మండలంలోని బోరిగాం గ్రామంలో గురువారం సంభవించిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది.కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి క్షణాల్లోనే వ్యాపించి భీభత్సాన్ని సృష్టించాయి.ఈ ప్రమాదంలో మూడు నివాస గృహాలతో పాటు రెండు పశువుల కొట్టాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి.మంటల ధాటికి ఇళ్లలో ఉన్న నిత్యావసర వస్తువులు,నగదు,ధాన్యం మరియు ఇతర విలువైన సామాగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి.అగ్నిప్రమాదం జరిగిన సమయంలో గ్రామస్థులు మంటలను అదుపు చేసేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ అప్పటికే భారీ నష్టం సంభవించింది.సమాచారం అందుకున్న వెంటనే ఇచ్చోడ నుంచి ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుని గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అధికారులు,గ్రామస్థులు కలిసి కష్టపడి మంటలను అదుపులోకి తీసుకురావడంతో మరింత నష్టం తప్పింది.ఈ ఘటనలో జాధవ్ ప్రేమ్‌సింగ్,జాధవ్ సుందర్, జాధవ్ అంబర్‌సింగ్ నివాస గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి.అలాగే జాధవ్ రెడ్డియా,రాథోడ్ బిక్కులాల్‌కు చెందిన పశువుల కొట్టాలు పూర్తిగా దగ్ధమయ్యాయి.దీంతో బాధిత కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడటంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.జరిగిన ఆస్తి నష్టం కనీసం రూ.20 లక్షల వరకు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.తమ సర్వస్వాన్ని కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి సహాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# సంగెం తండా అంగన్ వాడీలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతం

## అంగన్ వాడీ, ఆరోగ్య సిబ్బందికి ఘన సన్మానం




బాన్సువాడ : నసురుల్లాబాద్, మార్చి 12 ప్రజాదర్బార్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్ మండలం సంగెం తండాలో మేరా యువభారత్, సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో సేవలందిస్తున్న మహిళలను సన్మానిస్తూ మహిళల పట్ల గౌరవాన్ని చాటే విధంగా ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ ఐసీడీఎస్ సీడీపీఓ సౌభాగ్య, అంగన్ వాడీ సూపర్ వైజార్ సుమలత హాజరై గర్భిణీ మహిళలకు సంప్రదాయబద్ధంగా సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారికి ఆశీర్వచనాలు అందించి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సౌభాగ్య మాట్లాడుతూ. ఒకప్పుడు మహిళలను వంటింటికే పరిమితం చేసిన రోజులు ఉన్నాయని, చదువుకునే అవకాశాలు కూడా లేకుండా ఇంటి గడప దాటనివ్వని పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. కానీ నేడు అదే మహిళలు విద్య, విజ్ఞానం, సాంకేతికత, అంతరిక్షం సహా అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ దేశ ప్రగతికి కీలకంగా మారారని తెలిపారు. మహిళల గౌరవాన్ని గుర్తుచేసే విధంగా ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం సంతోషకర మని పేర్కొన్నారు. సంగెం తండాలో యువకులు ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని తెలిపారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సునీల్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామానికి సేవలందిస్తున్న అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పారిశుద్ధ్య కార్మికులు వంటి మహిళలను గౌరవించడం ద్వారా వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. ప్రతి మహిళను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు లలిత, కవిత, జుబేదా, ఏఎన్ఎం శాంతి, ఆశా వర్కర్ అక్షయతో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# సంస్కృతి స్కూల్‌లో ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ డెమో

చేవెళ్ల, మార్చి 12(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి స్కూల్‌లో విద్యార్థులు, సిబ్బందికి అగ్నిమాపక భద్రతపై అవగాహన కల్పించేందుకు ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని ఎలా నివారించాలనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలకు దారితీసే సాధారణ కారణాలు, వాటిని నివారించేందుకు పాటించాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిని ఎలా అదుపులోకి తేవాలి, ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. దీంతో విద్యార్థులు భద్రతా చర్యల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి, కానిస్టేబుళ్లు ప్రశాంత్, గోపాల్, నరసింహ, శివకుమార్ నిర్వహించి విద్యార్థులకు ఉపయోగకరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఏ. శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రేహానా పాల్గొన్నారు.



# పట్టణ కేంద్రాల్లో ఆదాయ మార్గాలను పెంచుకొని అభివృద్ధి చేయాలి

## --ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 12. ఆదాయ మార్గాలను పెంచుకుని గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో సర్పంచులు, కౌన్సిలర్లుకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు.

ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విరిగిన వంగిన విద్యుత్తు పోల్స్, విద్యుత్తు వైర్లు, ఇండ్లపై నుండి వెళ్తున్న 11 కెవి విద్యుత్తు వైర్లు గుర్తించి వాటిని తొలగించాలని తెలిపారు. విరిగిన పోల్స్ స్థానంలో నూతన పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. 99 రోజుల ప్రణాళికలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పంచాయతిలు, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా తయారు చేయాలని తెలిపారు. వ్యర్థాలు తొలగించాలని, మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలని తెలిపారు. ప్రజలను ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, శిక్షణ ద్వారా ఆచరణలో అమలు చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణంలో కోతులు, కుక్కల బెడద నివారణకు స్థానిక వనరులు ద్వారా ఆదాయం సమకూర్చుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, 14 నిండి 15 సంవత్సరాలు మధ్య వయస్సున్న బాలికలు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా హెచ్ పివి వాక్సిన్ వేయించాలని తెలిపారు.

జిల్లాలోని 2425 మంది బాలికలను గుర్తించామని వారందరు తప్పకుండా వాక్సిన్ తీసుకునే విధంగా అవగహన కల్పించాలని తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మార్చి 6 నుండి జూన్ 12వ తేదీ వరకు శాఖల వారిగా చేపట్టాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ వివరించారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి జాబితా తయారు చేసి ప్రజలకు తెలియ చేయాలని తెలిపారు. ఈ నెల 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. గ్రామాలు, పట్టణంలో సర్పంచు లు, చైర్మన్లు ఈ కార్యక్రమాన్ని ఒక మూవ్ మెంట్ లాగా చేసి పరిశుభ్ర గ్రామాలు, పట్టణాలుగా తయారు చేయాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల సర్పంచు లకు, మున్సిపల్ చైర్మన్ కు 99 రోజుల కార్యక్రమం షెడ్యూల్ ఇచ్చామని తుచ తప్పక పాటించాలని తెలిపారు.

అనంతరం పంచాయతి, మున్సిపల్, వైద్య, పోలీస్, రవాణా, సంక్షేమ శాఖల అధికారులు, వ్యవసాయ, ఎక్సైజ్, విద్యా, యువజన సర్వీసులు క్రీడల శాఖ, అటవీ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాలికలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, ఎఎస్పీ నరేష్ కుమార్ మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఆఫ్-పంప్ బైపాస్ శస్త్ర చికిత్సతో హృద్రోగి ప్రాణాలు కాపాడాము

## యశోదా హాస్పిటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర





కోదాడ,మార్చి 12(ప్రజాదర్బార్): షుగర్, రక్తపోటు వంటి దీర్ఘకాలిక సమస్యలతో పాటు తీవ్రమైన గుండె జబ్బుతో బాధపడుతున్న అధిక ప్రమాద స్థితిలోని 61 ఏళ్ల మహిళకు మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా క్లిష్టమైన గుండె శస్త్రచికిత్స నిర్వహించి ఆమె ప్రాణాలను కాపాడినట్లు మలక్ పేట యశోద హాస్పిటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండెకు సరైన రక్త సరఫరా లేకపోవడం వల్ల ఛాతి నొప్పి, తీవ్ర అలసట వంటి సమస్యలతో బాధపడుతున్న ఆమె ఆసుపత్రిని సంప్రదించగా, పరీక్షల్లో గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే ప్రధాన నాళంలో మళ్లీ అడ్డంకి ఏర్పడినట్లు వైద్యులు గుర్తించారు. ఇప్పటికే షుగర్, రక్తపోటు సమస్యలు ఉండటం వల్ల ఈ కేసు అత్యంత ప్రమాదకరమైనదిగా మారిందని వైద్యులు తెలిపారు. రోగి ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా పరిశీలించిన అనంతరం, గుండెను ఆపకుండా నిర్వహించే అత్యాధునిక ఆఫ్-పంప్ బైపాస్ శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. అనుభవజ్ఞులైన కార్డియోథోరాసిక్ వైద్య బృందం గుండెకు కొత్త రక్త మార్గాలు ఏర్పాటు చేస్తూ రెండు బైపాస్‌లను విజయవంతంగా పూర్తి చేసింది. శస్త్రచికిత్స అనంతరం రోగిని కార్డియాక్ ఐసీయూలో నిపుణుల పర్యవేక్షణలో ఉంచి చికిత్స అందించగా, అదే రోజున వెంటిలేటర్ తొలగించి ఆమెను త్వరగా కోలుకునేలా చేశారు. తదుపరి రోజుల్లో క్రమంగా నడక ప్రారంభించగా, శస్త్రచికిత్సానంతర ఎలాంటి సమస్యలు లేకుండా ఆరోగ్యం మెరుగుపడింది. గుండె పనితీరు సాధారణంగా ఉందని, గుండె బలంగా పనిచేస్తోందని పరీక్షల్లో నిర్ధారణ కావడంతో రోగిని స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు. అధిక ప్రమాదం గల గుండె వ్యాధి కేసుల్లో కూడా గుండెను ఆపకుండా శస్త్రచికిత్స నిర్వహించే సదుపాయాలు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అనుభవజ్ఞులైన గుండె శస్త్రవైద్యులు, మరియు 24 గంటల కార్డియాక్ క్రిటికల్ కేర్ సేవలు యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేకతగా నిలుస్తున్నాయని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న గుండె రోగులకు కూడా సకాలంలో సరైన చికిత్స అందించి విజయవంతంగా నిర్వహించే పూర్తి సామర్థ్యం యశోదా హాస్పిటల్స్‌కు ఉందని తెలిపారు.

# నేటి నుండి అష్టోత్తర శతకుండ సహిత శతరుద్ర మహాయాగం

## - మహా యాగంలో భాగంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు





కాల్వశ్రీరాంపూర్,మార్చి12(ప్రజాదర్బార్): కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల పాండవుల గుట్ట శ్రీ జగత్ మునీశ్వర స్వామి ఆలయంలో చేపట్టే అష్టోత్తర శతకుండ సహిత శతరుద్ర మహాయాగం కోసమై మండల కేంద్రంలోని అన్నిఆలయాలలో ప్రత్యేక పూజలు చేపట్టడం జరిగిందని ఆశ్రమ పీఠాధిపతులు బసవత్తుల రాజమౌళీశ్వర స్వామి తెలిపారు. గురువారం గ్రామంలోని ఆలయాలైన పోచమ్మ,ఎల్లమ్మ, మాడేలేశ్వర స్వామి,ఆంజనేయ స్వామి,మార్కండేయ,శివాలయం,వెంకటేశ్వర స్వామి,వాసవి కన్యకా పరమేశ్వరి,రామాలయం,కృష్ణాలయం,పెద్దమ్మ,ఎర్ర మల్కమ్మ దేవాలయాలలో గ్రామ భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ మహా యాగాన్ని ఉద్దేశించి ఆశ్రమ పీఠాధిపతులు బసవత్తుల రాజమౌళీశ్వర స్వామి మాట్లాడుతూ.. నేటి నుండి చేపట్టబోయో అష్టోత్తర శతకకుండా సహిత శత రుద్రమహా యాగం13 శుక్రవారం నుండి 15 ఆదివారం వరకు జరగనుందని. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హోమ కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. లక్ష్మీ గణపతి హోమం,చండీ హోమం,ద్వాదశక్షర మంత్ర హోమం,శత రుద్ర లక్ష బిల్వార్చన,కుంకుమార్చన,విశ్వశాంతి కళ్యాణం,పూర్ణాహుతి, సమయానుకూలంగా ప్రవచనాలు,సాంస్కృతిక కార్యక్రమాలు వంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. 15న వేద పాఠశాల రజతోత్సవ వేడుకలు,వేద పండిత సభ,సన్మాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రం నలుమూల నుండి భక్తులు ఈ కార్యక్రమానికి వస్తున్నందున ఆశ్రమ ఆలయంలో అన్ని రకాల సౌకర్యాలు చేపట్టడం జరిగిందని,భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. 3 రోజుల పాటు నిర్వహించే మహాయాగా కార్యక్రమంలో భాగంగా అపోలో రీచ్ ఆసుపత్రి వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని,బిపి, షుగర్,కిడ్నీ,గుండెకి సంబంధించి వ్యాధులకు టెస్టులు ఉచితంగా నిర్వహించనున్నట్లు శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు.

# పేదల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - మంత్రి వెంకటరెడ్డి






నల్లగొండ మార్చి 12 (ప్రజాదర్బార్) ప్రజా ప్రతినిధులు,అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, మున్సిపల్ కాన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయని,మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, వారి సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, తన వంతు సహకారం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎల్లప్పుడు ఉంటుందని వెల్లడించారు. ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పారిశుధ్యం పై దృష్టి సారించాలని, అలాగే బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ,వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. 10400 కోట్ల రూపాయలతో చేపట్టనున్న హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులకు టెండర్లు పిలవడం జరిగిందని 320 కోట్ల రూపాయలతో నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు రహదారి విస్తరణకు టెండర్లు పిలిచామని, మాల్ హైదరాబాద్ లైన్ విస్తరణ పనులు కూడా చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు,కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు ప్రజల సమస్యలు తెలుస్తాయని, మున్సిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మమేకమై ప్రజలకు సౌకర్యాలు,

సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపుకలెక్టర్,నల్గొండ ఆర్ డి వై. అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్సీ

## 7 ఆర్ కాలువ పనులు వెంటనే ప్రారంభించాలి: సిపిఐ



మునుగోడు మార్చి 12 (ప్రజా దర్బార్ ) నల్గొండ జిల్లా మునుగోడు మండలం కల్వలపల్లి గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను సిపిఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగునీటి కొరతతో బోరు బావులపై ఆధారపడి సాగు చేసిన వరి పంటలు ఎండిపోవడంతో రైతు నాయకుల విజ్ఞప్తి మేరకు ఆయన పంట పొలాలను సందర్శించారు. ట్యాంకర్ నీటితో పంటలను కాపాడుకునే పరిస్థితి రావడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలువలపల్లి గ్రామ సాగునీటికి సంబంధించిన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాలువ నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మునుగోడు ప్రాంతంలోని 17 గ్రామాల్లో వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని పేర్కొంటూ బాధిత రైతులకు ఎకరాకు 40 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు నుంచి కాలువను కృష్ణాపురం వరకు పొడిగించి మునుగోడు, నల్లగొండ మండలాల చెరువులను నింపాలని కోరారు. పులిపలుపుల, కలువలపల్లి కాషవారి గూడెం, బీరెల్లి గూడం గ్రామాలకు తక్షణమే నీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు 7ఆర్ కాలువ నిర్మాణం కోసం కలవలపల్లి గ్రామం నుంచి 36 ఎకరాల భూమిని సేకరించినప్పటికీ పనులు పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని లేదంటే 17 గ్రామాల రైతులను సమీకరించి సాగునీటి కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు రైతు సంఘం నాయకులు కలవలపల్లి మాజీ సర్పంచ్ గట్టుపల్లి నర్సిరెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగూరి నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, ఉపసర్పంచ్ విరమల్లు, సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేశం, ఎంపల్ల సాయిలు, పంతంగి లక్ష్మయ్య, గుండెబోయిన ధనమ్మ, లచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 16 నుండి ఒంటిపూట బడులు ఆదేశాలు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ

వరంగల్ ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి12 ఈనెల 16వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒంటి పూట లో భాగంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. అనంతరం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తారు. అయితే పదో తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. అలాంటి పాఠశాలల్లో మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుండి ప్రారంభమవుతాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభమవుతాయని పేర్కొంది.ఇక రంజాన్ సందర్భంగా కూడా పాఠశాల సమయాల్లో మార్పులు చేశారు.



ముఖ్యంగా ప్రభుత్వ ఎయిడెడ్ ఉర్దూ మీడియం పాఠశాలల్లో ప్రత్యేక టైమ్‌టేబుల్ అమలు చేయాలని ఆదేశించారు. ఆ పాఠశాలల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. అవసరమైతే వారానికి ఒక రోజు అదనంగా తరగతులు నిర్వహించవచ్చని కూడా విద్యాశాఖ సూచించింది. విద్యార్థుల ఆరోగ్యం, పరీక్షల నిర్వహణ, మతపరమైన సందర్భాలను సమన్వయం చేస్తూ ఈ మార్పులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి ధ్యానం శ్రీరామరక్ష

## బంగ్లా ఆంజనేయరెడ్డి, అమ్మపల్లి బాలకృష్ణారెడ్డి



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి12(ప్రజాదర్బార్) ఎలాంటి వ్యాధులు ఉన్నా తొలగించుకోవడానికి, ఎలాంటి జబ్బులు రాకుండా నివారణకు ధ్యానం శ్రీరామ రక్ష అవుతుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శులు బంగ్లా ఆంజనేయరెడ్డి, అమ్మపల్లి బాలకృష్ణారెడ్డి అన్నారు. బిపి షుగర్ గుండె జబ్బులు నిత్య కృత్యం అవుతున్న తరుణంలో ప్రతినిత్యం ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని వారు అన్నారు. గురువారం వికారాబాద్ మండలం,మున్సిపల్ లోని అలంపల్లి, కొంపల్లి, అత్వెల్లి, మదనపల్లి, ఎర్రవల్లి,గ్రామాలలో ప్రజలకు ధ్యానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎవరి వయసు ఎంత ఉంటుందో అన్ని నిమిషాలు ప్రతి నిత్యం ధ్యానం చేయడం వల్ల తలనొప్పి నుంచి క్యాన్సర్ లాంటి ప్రమాదకర జబ్బులు కూడా నయం అవుతాయని వారు అన్నారు. ధ్యానానికి సమయమే పెట్టుబడి అని వారు అన్నారు. ఏ సమయంలోనైనా చేసుకోవచ్చని వారు అన్నారు. విద్యార్థులు ధ్యానం చేయడం వల్ల చదువుల పరమైన ఆరోగ్యపరమైన లాభాలను పొందుతారని వారు అన్నారు. వారిలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి బుద్ధి కుశలత మెరుగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు గుండం శైలజ, సుభద్ర, వెంకటేష్ పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య, అంగన్వాడి భవనాలకు భూమిపూజ



తంగళ్ళపల్లి, మార్చ్ 12(ప్రజా దర్బార్):రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని జిల్లెళ్ళ గ్రామంలో నూతన భవనాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. జిల్లెళ్ళ గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడి భవనం, 10 లక్షల రూపాయలతో లక్ష్మీ మహిళా సమాఖ్య సంఘ భవనం నిర్మించనున్నారు. అలాగే కస్బే కట్కూర్ గ్రామంలో సమన్వయ, భగవతి మహిళా వీవో మహిళా సమాఖ్య భవనాలకు 10 లక్షల రూపాయల చొప్పున మంజూరు కావడంతో ఆ భవనాల నిర్మాణానికి కూడా భూమిపూజ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నేరాల నర్సింగ్ గౌడ్, జిల్లెళ్ళ సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్, కట్కూర్ సర్పంచ్ బొడ్డు స్వాతి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పబ్బతి కృష్ణారెడ్డి, మునిగల రాజు, రాజేశ్వర్ రావు, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భవనాలు మంజూరు చేయడంపై మహిళా సంఘాల సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యలను పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు

## - మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్

జిన్నారం(గుమ్మడిదల), మార్చి 12 (ప్రజాదర్బార్):ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు చేపడతామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. గురువారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు 18వ వార్డులో వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డితో కలిసి ఆయన పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించారుఈ సందర్భంగా కాలనీ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల పరిస్థితి, త్రాగునీటి సరఫరా, చెత్త తొలగింపు, స్ట్రీట్ లైట్లు, విద్యుత్ సమస్యలపై స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కౌన్సిలర్ రాజిరెడ్డి చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారుసమస్యలను పరిశీలించిన అనంతరం చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, స్థానిక



సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని చెప్పారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభిశెట్టి రాజశేఖర్, నాయకులు మద్ది శేఖర్ రెడ్డి, కృష్ణ, కిషోర్, అర్జున్ తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన తాపీ మేస్త్రి వల్లెపు శ్రీనివాస్.

## తన సొంత ఖర్చులతో పేదింటి బిడ్డకు కళ్యాణం చేసిన తాపీ మేస్త్రి శ్రీను

నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్; పేదింటి బిడ్డకు పెళ్లి చేసిన ఘనత తాపీ మేస్త్రీకి దక్కింది.సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ మండలం, వేపల సింగారం గ్రామానికి చెందిన వేముల వీరబాబు -- సునీత దంపతులు బ్రతుకుతెరువు కోసం నడిగూడెం వచ్చి జీవనం సాగిస్తున్నారు. కుటుంబ పరిస్థితులు చాలా క్లిష్టంగా ఉండటంతో పాటు వారికి ముగ్గురు కుమార్తెలు ఉండటంతో కుటుంబ పోషణ కూడా చాలా కష్టంగా మారింది. ఈ పరిస్థితుల్లో పెద్ద కుమార్తె నాగలక్ష్మి వివాహం చేయడం వారికి భారంగా మారింది.. దిక్కు తోచని స్థితిలో ఉన్న కుటుంబానికి తానే దేవుడు అయ్యి పెద్ద దిక్కులా మారాడు. మానవత్వం చాటుకున్న ఈ మనసున్న మహారాజును చూసి దంపతులు వివాహ ఖర్చును తానే భరిస్తానని చెప్పటం ఎంతో సంతోషదాయకమని తెలిపారు. చెప్పినట్లే ఆయన మాట నిలబెట్టుకుని గురువారం నాగలక్ష్మి వివాహాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి సుమారు 70,000 ఖర్చు చేసి తన ఉదారతను చాటుకున్నారు.నిరుపేద కుటుంబానికి



అండగా నిలిచిన వల్లెపు శ్రీనివాస్ సేవా భావాన్ని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ, మరియు గ్రామ ప్రజలు స్థానికులు ప్రశంసిస్తున్నారు. తన కుమార్తెకు వివాహం జరిపించిన వల్లెప్ శ్రీనుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా ప్రతినిధులు , అధికారులు సమన్వయంతో పని చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ ప్రతినిధి, మార్చ్ 12:( ప్రజా దర్బార్ ) ప్రజా ప్రతినిధులు-అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు, సర్పంచులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నోడల్ అధికారి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి , తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ హే.. తో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. పట్టణ ,గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక బృహత్కర కార్యక్రమం ఇది అని అన్నారు. గ్రామ సర్పంచులు గ్రామం నాది అనే స్వభావాన్ని కలిగి ఉండాలన్నారు. 99 రోజుల్లో అనేక కార్యక్రమాలు చేపడుతునట్లు చెప్పారు. సుబిక్షమైన పట్టణ ,పల్లెల కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల అబివృద్ధి , ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం నిరతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, జీరో విద్యుత్,సన్నబియ్యం,మెడికల్ కాలేజీ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం లాంటి అనేక పథకాలు చేపట్టామన్నారు.అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను తీర్చి, పథకాలు ముందుకు తీసుకెళ్లాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



మాట్లాడుతూ.. శాంతి భద్రతను కాపాడాలని,రోడ్డు ప్రమాదాల వల్ల రోజు రోజుకు మరణాల సంఖ్య పెరుగుతుందని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి,డ్రగ్స్,సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నోడల్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టణ,గ్రామీణ ప్రజా ప్రతినిధుల పదవి చిన్నదైన బాధ్యత పెద్దదన్నారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా అవసరాలను తీర్చాలన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..పట్టణ,గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజల సమస్యలను గుర్తించి, పరిష్కారం చూపించాలన్నారు . అంతకు ముందు సమాచార పౌర సంబంధాల శాఖ మెదక్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల ఫోటోల ఎగ్జిబిషన్ ను అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తిలకించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా మర్రిగూడ సీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమం

మర్రిగూడ, ప్రజాదర్బార్ : వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లోని డయాలసిస్ వార్డులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిడ్నీ ఆరోగ్యంపై రోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు.డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కిడ్నీలు మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలు అని, వాటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ప్రస్తుతం మర్రిగూడ డయాలసిస్ సెంటర్‌లో 32 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నారని, వారికి క్రమం తప్పకుండా డయాలసిస్ సేవలు అందిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలతో పేద ప్రజలకు పెద్ద ఎత్తున ఉపశమనం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు.అలాగే కిడ్నీ సంబంధిత వ్యాధులు రాకుండా ఉండాలంటే తగినంత నీరు తాగడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రక్తపోటు మరియు మధుమేహం వంటి వ్యాధులను నియంత్రణలో ఉంచుకోవడం అవసరమని సూచించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని



ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్స్ శ్రీదేవి, సంధ్య, డయాలసిస్ ఇన్‌చార్జ్‌లు గిరి, సంధ్య, అనూష, సిస్టర్స్ రేవతి, మంగమ్మ, ఆరోగ్య మిత్రలు గిరి, యాదయ్యతో పాటు ఆసుపత్రి సిబ్బంది మరియు రోగులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో రోగులతో కలిసి కేక్ కట్ చేసి వరల్డ్ కిడ్నీ డేను జరుపుకున్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 12 (ప్రజాదర్బార్): ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. గురువారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మరికుంట్ల నాగన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు నెలకు 15 వేల రూపాయలు వేతనం ఇస్తామని మేనిఫెస్టోలో పేర్కొని ఆశలకు హామీ ఇవ్వడం జరిగిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలైనా ఇప్పటివరకు ఆశా వర్కర్లకు ఒక్క రూపాయి వేతనం పెంచకపోగా గత రెండు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని ఆశా వర్కర్లకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆశ వర్కర్ కి వ్యక్తిగత బీమా సౌకర్యం కల్పించాలని ప్రమాదంలో మరణిస్తే ప్రతి ఆశ వర్కర్ కి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా



రూపంలోచెల్లించాలని అర్హులైన ఆశలకు ప్రమోషన్ ఇవ్వాలని ప్రమాదంలో ఆశా వర్కర్ చనిపోతే వారి కుటుంబంలో ఒకరి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి వీరి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరుణ, హసీనా, సునీత, రజిని, సరిత, సుకన్య, సావిత్రి, రమ్య, విజయ, కీర్తన, సునీత, సులోచన, లక్ష్మి, సైదమ్మ సరస్వతి, పద్మ, యాకమ్మ, యాకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన డీఆర్‌డీఓ

ముత్తారం,మార్చి12(ప్రజాదర్బార్) ముత్తారం మండలంలోని కస్తూర్బా గాంధీ (ఖ+దీఎ)బాలికా పాఠశాలను గురువారం డీఆర్‌డీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలు,విద్యార్థినుల హాజరు,వసతి సౌకర్యాలు,పరిశుభ్రత,మధ్యాహ్న భోజన నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడి వారి చదువు పరిస్థితులు,పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అలాగే విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారికి అందుతున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం:ఆడే గజేందర్..

ప్రజాదర్బార్ నేరడిగొండ,మార్చి12 : నేరడిగొండ మండలంలోని బోరిగం గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లలు మరియు కొట్టంలు పూర్తిగా కాలిపోవడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వెంటనే గ్రామానికి చేరుకుని స్థానిక సర్పంచ్ వినేష్‌తో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని బరోసానిచ్చారు. బాధితుల పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని,అలాగే ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కొత్త ఇళ్లు మంజూరు చేయించే దుకు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.గ్రామస్థులు కూడా బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని,బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద నిత్యవసర సరుకులు పంపుతానని తెలిపారు.ఈ కార్యక్రమములో ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ రాథోడ్ వినీష్,గ్రామ నాయకుడు పవర్ మున్నా మహారాజ్, రాథోడ్ మోహన్,రాథోడ్ మదన్ సింగ్,పవర్ సోవన్, రాథోడ్ పూల్ సింగ్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి,యండి సద్దాం,జాదవ్ పవన్,రాథోడ్సందీప్,రాథోడ్ గులాబ్ సింగ్,రాథోడ్ సాయి గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగాలి

# గ్రామ సభలలో నిధులను ఖర్చు చేయాలి

### - అభివృద్ధి పనులు చేపట్టాలి - ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలి - మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి,మార్చి 12(ప్రజాదర్బార్): గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ,సెర్ప్, వైద్య ఆరోగ్య, విద్యా మరియు సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన మరియు క్రీడా శాఖల పై శిక్షణ తరగతులు నిర్వహించగా మహిళా, శిశు సంక్షేమం, వైద్యం పై శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ప్రారంభించారు. జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మధ్యాహ్నం మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలను గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటిలో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని ఆ నిధులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిద్యం లేకపోయినప్పటికీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆనాడు చేసిన పనులకు కొంత మేరకు బిల్లులు చెల్లించగా ప్రస్తుతం 50 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఇటీవల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సిలర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని, శిక్షణలో అవగాహన చేసుకున్న ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించడానికి తొమ్మిది రకాల అంశాలను పొందుపరచిందని, వాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీ కోటి రూపాయలు, మరో రెండు గ్రామపంచాయతీలకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు. మారుమూల గ్రామాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీతక్క తెలిపారు.గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచ్ ల పాత్ర ఎంతో కీలకమైనదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందచేయడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వైద్య సేవలు పొందడానికి జిల్లా ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యే వారని నేడు ములుగు జిల్లాకు మెడికల్ కళాశాల రావడమే కాకుండా నర్సింగ్ కళాశాల ఏర్పాటు జరిగిందని, 15 మంది ప్రత్యేక వైద్య నిపుణులచే వివిధ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి ఇక్కడి కళాశాలలోనే వైద్య పట్టా పొందే అవకాశం దక్కిందని, ప్రతి ఒక్కరికి వైద్యం అనేది ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ప్రస్తుతం 60 శాతం కేసులను పరీక్షించి ఇక్కడే వైద్య సేవలు అందిస్తున్నారని, గత మూడు నెలల



క్రితం ఏకంగా రెండు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు శాస్త్ర చికిత్సలు చేసి విజయవంతం చేశారని హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు పెన్షన్ మంజూరు విషయంలో ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తీసుకవచ్చిందని ధ్రువీకరణ పత్రం స్థానంలో యు డి ఐ డి కార్డును ప్రవేశపెట్టడం జరిగిందని, దివ్యాంగులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందు ఈ కార్డు తప్పనిసరిగా పొంది ఉండాలని అన్నారు. యు డి ఐ డి కార్డు కోసం దివ్యాంగులు మీసేవ కేంద్రాల ద్వారా స్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి గురువారం సామాజిక ఏరియా ఆసుపత్రిలో జరిగే సదరం క్యాంప్ కు వైద్య పరీక్షకు హాజరుకావాలని తెలిపారు. క్యాంపు ద్వారా వైద్య పరీక్షలు జరిగిన అనంతరం 30 రోజుల్లో యు డి ఐ డి కార్డు పోస్ట్ ద్వారా నేరుగా తమ చిరునామాకు చేరుతుందని అనంతరం పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా ప్రతి పీహెచ్సీలో గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్. మహేందర్ జి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్మెన్ చింతనిప్పుల చంద్ర కళ, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రజా పాలతో నాగర్ కర్నూల్ జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలి :మంత్రి జూపల్లి కృష్ణారావు





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 12 (ప్రజా దర్బార్)గురువారంనాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సభ్యులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సులో రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, జిల్లా పరిషత్ సీఈఓ దేవ సహాయం, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల తదితర ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు విధానం, ప్రజలకు అందించాల్సిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ అవగాహన సదస్సులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పది అంశాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులకు ఇదొక మంచి అవకాశంగా తీసుకొని గుర్తింపు వచ్చేలా పని చేయాలనిమంత్రితెలిపారు.వార్డులు,గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు ఉదయం 6 గంటలకు మార్నింగ్ నిర్వహించి ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలు పది అంశాల వారీగా నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరే విధంగా ప్రజాప్రతినిధులు అధికారులు నివచతో పని చేయాలని ఈ కార్యక్రమాన్ని ఆశామాషిగా తీసుకోవద్దని మంత్రి తెలిపారు. కళ్యాణం లక్ష్మీ షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన పెళ్లయిన వారం రోజులకే ఆన్లైన్లో నమోదు చేసేలా కృషి చేయాలని 20 రోజుల్లోనే మంజూరు అయ్యేలా అధికారులు శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తు కు రిసిప్ట్ తప్పనిసరిగా ఇవ్వాలని, విద్యార్థులకు ర్యాంకులు మార్కులు ముఖ్యం కాదని మంచి జ్ఞానవంతమైన చదువు అందిస్తేనే సమాజంలో రాణించగలుగుతారని మంత్రి తెలిపారు. భూ భారతి దరఖాస్తులకు సంబంధించిన దరఖాస్తులను రానున్న 20 రోజుల్లో పరిష్కరించాలని వాటిపై పూర్తిస్థాయిలో సమీక్ష సమావేశం ప్రజాప్రతినిధులతోకలిసినిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. సర్పంచులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ మంచి అవకాశంగా భావించాలని, ప్రజల్లో నిరంతరం ఉండడం వల్ల మంచి పేరుతో పాటు గుర్తింపు ఉన్నత స్థానాల్లో రాణించేందుకు ఇదొక అవకాశం గా తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు సూచించారు. అంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టే 10 అంశాల వారిగా నిర్వహించే ప్రతి అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏప్రిల్ 2 తేదీన గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించి పది అంశాలను క్షుణ్ణంగా అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏప్రిల్ 16న మండల స్థాయి సమావేశాలు, మే 2న నియోజకవర్గస్థాయి, మే 22న జిల్లాస్థాయి, జూన్ 2న రాష్ట్రస్థాయిలో ప్రజా పాలన ప్రగతి నివేదికపై సమావేశాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అంశానికి ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని, వారి జిల్లాలో గ్రామస్థాయిలో పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలను అమలు చేసేందుకు ప్రజా ప్రతినిధుల కీలకమని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆశయాల కనుగుణంగా ప్రజాప్రతినిధులు అధికారులు సమిష్టిగా కృషిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకు వచ్చేలా పనిచేద్దామని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు విధానంపై దిశానిర్దేశం చేశారు. ఈనెల 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో 99 రోజులపాటు వివిధ శాఖలకు సంబంధించిన పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలునిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ ప్రస్తుతం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం-ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ,పోషకాహారకార్యక్రమా లునిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్-సీట్బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామాల్లోనే ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రజలతో మంచి పేరు ప్రతిష్టలు పొందడంతో పాటు వ్యక్తిగతంగాగుర్తింపునుపెంపొం దించుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నాగర్ కర్నూల్ జిల్లా వాసి నల్లమల్ల ముద్దుబిడ్డ ఆశయాల కనుగుణంగా ప్రజాప్రతినిధులు అందరం కలిసి జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్దామని ఎమ్మెల్యేఈసందర్భంగాసూచించారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల పాటు జరిగే కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులకు ప్రజలకు మంచి సత్సంబంధాలు ఏర్పడి, ప్రజా ప్రతినిధులకు గ్రామాలకు గుర్తింపు తెస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఉంటూనే గ్రామ సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.ముఖ్యంగా కల్వకుర్తి పట్టణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూప్రజా ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల మూడు మాసాల కాలం పూర్తి చేసుకుందని, ఇప్పటికే గ్రామాలు పట్టణాల్లో ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ సంక్షేమ పథకం లభించేందని, రానున్న 3 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం మరింత అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తుందని, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా సన్నద్ధం కావాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం గ్రామాల అభివృద్ధితో పాటు వ్యవసాయం సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తుందని, ప్రజా ప్రతినిధుల భాగ్యస్వామ్యంతో గ్రామాలు వాటిలో మరింత అభివృద్ధి సాధిస్తాయని, అందుకు ప్రజా ప్రతినిధులు మరింతగా కృషి చేయాలని కోరారు.నాగర్ కర్నూల్ పట్టణానికి 55 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. భోజన అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అవగాహన సదస్సులో ప్రజా ప్రతినిధులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక 10 అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన శాఖల అధికారులు అవగాహన కల్పించారు. అంతకుముందు నాగర్ కర్నూల్, కల్వకుర్తి కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్, చైర్ పర్సన్ లు మాట్లాడి తమతమ అనుభవాలను వెల్లడించారు.తెలంగాణ సారథి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పాటల ద్వారా వినిపించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, నాగర్ కర్నూల్ ఆర్టీవో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్లు, నాగిరెడ్డి, అహమ్మద్ హుస్సేన్, మురళి, నాగర్ కర్నూల్ తాహసిల్దార్ తబితారాణి, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలి,,





పజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,12,జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట లోని ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ లో ప్రీ ప్రైమరీ గ్రేడ్ విద్యార్థులకు నిర్వహించిన "గ్రాడ్యుయేషన్ డే" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారికి కొంత సమయాన్ని కేటాయిస్తూ ఉన్నట్లయితే వారికి తల్లిదండ్రులకు మధ్య సంబంధం, క్రమశిక్షణ, మంచి వాతావరణం మరింత పెంపొంది వారి భవిష్యత్తు ఉజ్వలంగా పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, రెవరెండ్ ఫాదర్ ఏరువ బాల సుధీర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వేణు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఎండి.ఆజం, బ్రహ్మానంద్ చారి, ఇందిరా గౌడ్, మెట్ల శ్రీను, ఖయూమ్, కోల శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ మండలంలో సాయి ఆప్టికల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ఆమనగల్ ప్రతినిధి మార్చి 12 ప్రజా దర్బార్. ఆమనగల్ మండలంలో సాయి ఆప్టికల్ శ్రావణి మల్లేష్ కంటి ఆప్టా లిస్ట్ నిపుణులు ప్రతినెల ఆమనగల్ లోని సాయి ఆప్టికల్ కంటి చికిత్సలయంలో 50 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల మధ్య ఉన్నటువంటి కంటి శుక్లాలు కంటి సమస్యలు కంటి సమస్యలను పరీక్షించి శుక్లాలు ఉన్నవారిని హైదరాబాదులోని పుష్పగిరి కంటి వైద్యాలయంలో లోని కంటి వైద్యశాలలో ఉచిత ఆపరేషన్లు చేయించడం జరుగుతున్నదని నిర్వాహకులు శ్రావణి మల్లేష్ తెలిపారు ఈరోజు 45 మంది కంటి శుక్లాలు ఉన్నవారికి ఆపరేషన్లకు పంపడం జరిగిందని వారు తెలిపారు అదేవిధంగా కంటి సమస్యలు ఉన్నవాళ్లను 75 మందిని పరీక్షలు జరిగిందని రెండో వారంలో కంటి సమస్యలు ఉన్నవాళ్లు సాయి ఆప్టికల్ కంటి వైద్య వైద్యాలయానికి రావాలని వారు తెలిపారు



# పదవ తరగతి వార్షిక పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలి.....

**- మెదక్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి.,......**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్......**



**మెదక్ ప్రతినిధి, మార్చి 12:( ప్రజా దర్బార్)**విద్యార్థులు తమలోని భయాన్ని పూర్తిగా విడనాడి పట్టుదల, క్రమశిక్షణతో చదివిపదవ తరగతి ఫలితాలలో మెదక్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపి, రాష్ట్రంలో మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .పదవ తరగతి పరీక్షలు నిమిత్తం విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్. 9848214166. ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు మరియు అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.జిల్లా లో పదవ తరగతి పరీక్షలు ఈ నెల 14. నుండి 16. ఏప్రిల్ వరకు నిర్వహణ మొత్తం 68 రెగ్యులర్ సెంటర్ లలో జరగనున్నాయి. మొత్తం 11247 మరియు 100 ప్రైవేట్ అభ్యర్థులు ఈ పరీక్షలకుహాజరవుతున్నారని చెప్పారు.ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా కోరటమైనది.: ఉదయం 09.30 నుండి 12.30/ 12.50గావీ వరకు జరుగుతుంది,విద్యార్థులు వారికీ కేటాయించిన పరీక్షా కేంద్రమును ఒక రోజు ముందుగా సందర్శించి పరీక్షా ప్రారంభపు తేది రోజు పరీక్షా కేంద్రం చేరుకొనుటకు గల అవాంతరాలను/ ఆలస్యాన్ని నివారించడానికి ఈ చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. విద్యార్థులు ప్రతి రోజు పరీక్షా కేంద్రమునకు అర గంట ముందుగానే చేరుకోని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి అని అన్నారు.పరీక్షా వ్రాసే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించబడిందని, అందుకు గాను విద్యార్థులు వారి హాల్ టికెట్ ను బస్సు కండక్టర్ గారికి చూపించవలసి ఉంటుందన్నారు.పాఠశాల నుండి హాల్ టికెట్స్ పొందలేనివిద్యా ర్థులుష్ఠ్ఠ. ఎంఫ్.వశ్రీఖ అస్త్రుఖఖు. స్త్రశీజ. అఅ అధికారిక వెబ్ సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు.పరీక్షా కేంద్రమునకు హాల్ టికెట్, రైటింగ్ ప్యాడ్, పెన్స్, పెన్సిల్స్ వంటి వ్రాత సామాగ్రి మాత్రమే వెంట తీసుకెళ్లాలన్నారు.సెల్ ఫోన్స్, పేజర్లు ఉ క్యాలక్యులేటర్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కానీ పరీక్షకు సంబందించిన టెక్ట్స్ బుక్స్, ప్రింటెడ్ మెటీరియల్స్, ఇతర నకలులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవని వెల్లడించారు.విద్యార్థిని విద్యార్థులు పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రం నుండి బయటకు వెళ్ళ కూడదని వివరిస్తూ . సమాదాన పత్రం పూర్తిగా నింపినప్పటికీ కేటాయించబడిన పూర్తి పరీక్షా సమయం ముగిసే వరకు హాల్ నుండి బయటకు వెళ్ళుటకు అనువదించబడదని చెప్పారు.విద్యార్థులకు జారీ చేయబడిన పరీక్షా హాల్ టికెట్ నందు గానీ, వావీ= షీట్ నందు గానీ ఏవైన ప్రింటింగ్ పొరపాట్లు ఉంటె సంబందిత ఆధార ప్రతులతో ఇన్విజిలేటర్ లేదా చీఫ్ సూపరింటెండెంట్ గారి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.పరీక్షా కేంద్రంలోని పరీక్షా నిర్వహణ సిబ్బందికి సూచనలు.పరీక్షా కేంద్రం నకు కేటాయించబడిన సిబ్బంది అందరు గుర్తింపు కార్డును ధరించవలెను. పరీక్షా కేంద్రంలో పరీక్షా నిర్వహణకు కేటాయించబడిన సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం నిషేధించబడిందని చెప్పారు.పరీక్షా కేంద్రంలోని ముఖ్య పరీక్షా పర్యవేక్షకుని అనుమతిలేనిదే ఎవ్వరు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశం ఉండదని వెల్లడించారు.పరీక్షా కేంద్రంనకు చుట్టుపక్కల 100 మీటర్ల వరకు 163 దీ.చీ.నా.నా సెక్షన్ అమలులో ఉన్నందున జనం సమూహాలుగా గుమిగూడి ఉండుట నిషేధంఅని చెప్పారు.ఆయా పరీక్షా తేదిలలో ఉదయం 8.00 నుండి సాయంత్రం 01.00 గంటల వరకు జీరాక్స్ సెంటర్లు మూసి వుంచవలెను.పరీక్షా కేంద్రం లోకి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు ఆఫీసర్, ఇన్విజిలేటర్, మెడికల్ సిబ్బంది, అటెండర్, వాటర్ బాయ్స్, అభ్యర్థులు మరియు ఇతర పరీక్షా నిర్వహణ సిబ్బంది ఎవ్వరు కూడా సెల్ ఫోన్స్, పేజర్లు ఉ క్యాలక్యులేటర్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకొని రావడం నిషేధం. అని తెలిపారు.కేంద్రంలో గుర్తించినట్లయితే సంబందికులపై ప్రభుత్వ పరిక్షల మాల్ ప్రాక్టీసు నిరోధక చట్టం 25/ 1997 ప్రకారం క్రమ శిక్షణ చర్యలు చేపట్టబడును. అని అన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం నందు ఏదైనా అత్యవసర సమాచారం తెలియజేయుటకు ఆయా పరీక్షా కేంద్రములకు ఆయా తేదిలలో విధులు కేటాయించబడిన పోలీస్ సిబ్బంది యొక్క ఫోన్ ను మాత్రమే వినియోగించవలెను. వివరించారు.ఇట్టి వినియోగానికి కూడా' కాల్ రిజిస్టర్ నిర్వహించి ఇన్కమింగ్ మరియు ఔట్గోయింగ్ కాల్స్ ను విధిగా రిజిస్టర్ నందు నమోదు చేయాలన్నారు.పదవ తరగతి పరీక్షల నిమిత్తం 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయబడినది. కంట్రోల్ రూమ్ నెంబర్. 9848214166.పై సూచనలతో పాటు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు ఆఫీసర్లకు మరియు ఇన్విజిలెటర్లకు ఇంతకముందే సరఫరా చేయబడిన పరిక్షల నిర్వహణ-శిక్షణా-కరదీపికలోని సూచనలను పాటిస్తూ సజావుగా పరిక్షల సహకరించవలసినదిగా కోరనైనది.

# గ్రామాల,పట్టణాల అభివృద్దే దేశ అభివృద్ధి..

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్......**






**మెదక్ ప్రతినిధి, మార్చి 12:( ప్రజా దర్బార్)**గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధి అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెండవ సెషన్ లో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు ,సర్పంచులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధిని, వాటి అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు నిరంతరం పని చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ.... గ్రామాలు పచ్చదనంగా మారాలన్నారు. మొక్కల పెంపకం ,ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారువైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలను సమన్వయం చేసుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డి సి హెచ్ శివ దయాల్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహారం లోపం గుర్తించి, పౌష్టికార లోపాన్ని శాశ్వతంగా తొలగించాలన్నారు. వివిధ పోషకాహారాలు ఉన్న ఆహారాన్ని ప్రజలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిరంతరం ఫాగింగ్ చేయాలని, మురుగు కాలువల శుభ్రత చేపట్టాలన్నారు.వర్షాకాలానికి ముందస్తు చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. డిఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలందరికీ పెన్షన్లు ,ఉపాధి హామీ, మహిళల సంరక్షణ, స్వయం సహాయక బృందాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. పాఠ్యపుస్తకాల పంపిణీ, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, తరగతులు నిర్వహణను సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు.అనంతరం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఆలయంలో గవర్నర్ దంపతుల పూజలు

**- ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికిన అధికారులు**







**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 12:**తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గురువారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్కు ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి,ఆర్టీఓ కృష్ణారెడ్డి తదితరులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.ముందుగా రాష్ట్ర గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం వేద పండితులు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆలయ ఈఓ భవాని శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు,వేద పండితులు పూర్ణకుంభంతో ఆలయ సంప్రదాయం ప్రకారం గవర్నర్ను ఆహ్వానించారు.తదనంతరం గవర్నర్ ధ్వజస్తంభం వద్ద మొక్కి,స్వామివారి అంతరాలయంలో అర్చనలు ,పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ స్వామివారి జ్ఞాపికను గవర్నర్కు అందజేశారు.ఆలయ అనువంశిక ధర్మకర్త స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం అనుబంధ దేవాలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో గవర్నర్ దంపతులు స్పటిక లింగానికి అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్పివి వ్యాక్సిన్ దోహదం...

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.....**






**మెదక్ ప్రతినిధి, మార్చి 12:( ప్రజా దర్బార్ )**ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం నాడు మెదక్ జనరల్ ఆసుపత్రి లో హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి , ఏరియా ఆసుపత్రుల్లో హెచ్పివి వ్యాక్సిన్ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.ఈ బాలికలందరికీ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్ ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ మద్దతు


**- అభివృద్ధి పేరిట కోహెడ రైతులకు అన్యాయం చేయడం సరికాదు:**

**- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**



**తుర్కయంజాల్, మార్చి 12 (ప్రజాదర్బార్)**ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూర్ డివిజన్లోని కోహెడలో నిర్మిస్తున్న అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం కోసం పేద ప్రజల భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకులు తెలిపారు.భూములు కోల్పోయిన రైతులకు మద్దతుగా తుర్కయంజాల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం భూముల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎలిమినేటి నరసింహ రెడ్డి, బీజేపీ నాయకులు రైతులతో కలిసి భూములను పరిశీలించారు.అనంతరం బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ, బీసీ రైతులు సాగు చేసుకుంటున్న భూములను ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. ఆ భూముల సాగుపైనే ఆధారపడి జీవిస్తున్న అనేక కుటుంబాలు ఈ రోజు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరిట రైతులకు అన్యాయం చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.రైతులకు తక్షణమే తగిన పరిహారంతో పాటు హౌసింగ్ ప్లాట్లు కేటాయించి న్యాయం చేయాలని బీజేపీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్త రామ్ రెడ్డి, బచ్చిగళ్ల రమేష్, కొండ్రు పురుషోత్తం, కందాల బల్దేవ్ రెడ్డి, కరాడి శ్రీలత అనిల్, బిక్షపతి, యూసుఫ్ రెడ్డి, విశాల్ గౌడ్, సురేష్ గౌడ్, శివ జేఏసీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య, అంకమ్మ తల్లి పదహారు రోజుల పండుగ






**చింతలపాలెం ప్రజాదర్బార్** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో గత నెల ఏప్రిల్ 25వ తారీకు నాడు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, గోపయ్య, అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట గ్రామ ప్రజలందరూ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతిష్టానంతరం సాంప్రదాయ పద్ధతిగా గురువారం రోజున 16 రోజుల పండగను మహిళలు బోనాలకు వేప మండలు, మామిడి ఆకులతో అలంకరించుకొని అమ్మవారికి నైవేద్యాలు వండుకుని బోనాలను తలపై ఎత్తుకొని డప్పు,మేలాల , డీజే పాటలతో మహిళలు నృత్యాలు చేస్తూ గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం 16 రోజులు గ్రామంలో ప్రజలు భక్తీ శ్రద్ధలతో ఎలాంటి మాంసం తినకుండా సాంప్రదాయ నియమాలు పాటించి 16 రోజుల తర్వాత అమ్మవారికి నైవేద్యం సమర్పించిన తర్వాత మాంసం ముట్టవచ్చని పండగ యొక్క ఆచారం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఆమనగల్ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరుల ఇందులో పాల్గొన్న పాపిశెట్టి రామకృష్ణ



**ఆమనగల్ ప్రతినిధి మార్చి 12 ప్రజా దర్బార్.** ఆమనగల్ పట్టణంలో ముస్లిం సోదరులకు ఉప్పల వెంకటేష్ మరియు పాపిశెట్టి రాము ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ముస్లింలకు ఇచ్చారు కార్యక్రమంలో భారతదేశంలో అన్ని మతాలు ఒకటేనని ముస్లింలకు అందరు సమానమేనని కులం మతం భేదం ఒకటేనని భారతదేశంలో ప్రజా సమితి రాజ్యంలో హోదాలో ఉన్నారని పాపిశెట్టి రామకృష్ణ వివరించారు ఇత్తారు విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు మసీదు కమిటీ సభ్యులు మాసూమ్ఖాదర్ ఖాద్రి కోట్ల విజయకృష్ణ కోట్ల వెంకటేష్ సంజీవ కుమార్ జహంగీర్ అఫ్జల్ బాబా అలీ జబ్బర్ నయన్ అబ్బు ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు

# వడ్డి లో 41 రకాల విత్తనాల పంపిణీ




**జహీరాబాద్ మార్చ్ 12 (ప్రజాదర్బార్)**న్యాల్కల్ మండలంలోని వడ్డి గ్రామంలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ ఆధ్వర్యంలో గురువారం ఫీల్డ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్పి 41 రకాల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి అవినాష్ శర్మ మాట్లాడుతూ.. రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. పంటల దిగుబడిని పెంచడం ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో మాధవి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలి

## - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య








**సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 12 (ప్రజాదర్బార్)** :ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘ భవనంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ వివిధ శాఖల అధికారులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో సందేశాన్ని ప్రాజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా విద్య, వైద్యం, పారిశుధ్యం తదితర రంగాల్లో అనేక అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా, సమాజమే దేవాలయంగా భావించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచుల కోసం జిల్లాలో ఇప్పటికే ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమాన్ని ఐదు అంచెల్లో అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేయాలన్నారు. గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునేందుకు ఎక్కడెక్కడికి నుండో వచ్చిన పేద విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు, రక్షణ కల్పించాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రోడ్ల పక్కన ఉన్న పిచ్చి మొక్కలు, చెరువుల కట్టలను శుభ్రం చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ భవనాలు, రోడ్ల నిర్మాణంలో అనవసర మెటీరియల్ వినియోగం లేకుండా ఖచ్చితమైన ప్రమాణాలతో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి గ్రామాల్లో జరిగే అన్ని కార్యక్రమాల్లో స్టీల్ పాత్రలను వినియోగించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి దశరథ్, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజా రాణి, అదనపు డీసీపీ కుషాల్కర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య ఇతర శాఖల జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# బావాజీ జాతర ఉత్సవాలకు ముఖ్యమంత్రి కి ఆహ్వానం







**కొత్తపల్లి: మండల్ మార్చి 12 (ప్రజా దర్బార్)కొత్తపల్లి:** కొత్తపల్లి, మండలంలోని, తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో, వచ్చేనెల ఏప్రిల్ 4 వ తేదీనజరిగే గురునాథ్ బావాజీ జాతర ఉత్సవాలకు ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తిమ్మారెడ్డిపల్లి గ్రామస్తులు దేవాలయ కమిటీ సభ్యులు. గురువారం, హైదరాబాద్ ముఖ్యమంత్రి నివాసంలో, మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఆహ్వానించారు తెలంగాణ,ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి,సానుకూలంగా స్పందించారు, ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుళ్ళ నరసింహ మాజీ సర్పంచ్ కొత్త మాలే రమేష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నరసింహారెడ్డి, రాజేష్ రాథోడ్, కే శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, నాగభూషణ్, రవి నాయక్, బాలరాజ్, మర్యాద పూర్వకంగా కలిసి బావజీ జాతరకు రావాలని కోరారు,

# క్రీడల్లో మెరిసిన పోలీసు సిబ్బంది......

## - పోలీసు సిబ్బంది ప్రతిభ అమోఘం.........

## - మెదక్‌లో ఘనంగా ముగిసిన పోలీసు వార్షిక క్రీడలు........

## - మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్.........







**మెదక్ ప్రతినిధి, మార్చి 12:( ప్రజా దర్బార్)**మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా పోలీసు క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా ముగిశాయని జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు విభాగాలకు చెందిన సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. క్రీడల ద్వారా సిబ్బందిలో ఐక్యత, స్నేహభావం పెంపొందించడమే కాకుండా విధుల్లో ఉండే ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వేస్లీ కళాశాల మైదానంలో డిఏఆర్ మెదక్ మరియు డీపీవో మెదక్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా జరిగిందని, ఈ మ్యాచ్‌లో డిఏఆర్ మెదక్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచింది. అలాగే కబడ్డీ పోటీలో డిఏఆర్ మెదక్ జట్టు మెదక్ డివిజన్‌పై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. వాలీబాల్ పోటీలో కూడా డిఏఆర్ మెదక్ జట్టు తూప్రాన్ డివిజన్‌పై గెలిచి విజేతగా నిలిచింది.బ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్ విభాగంలో సత్యనారాయణ విజేతగా నిలవగా, సుధాకర్ రన్నర్‌గా నిలిచారు. డబుల్స్ విభాగంలో యాదగిరి, దీనకర్ జోడీ విజేతలుగా నిలవగా, ఆంజనేయులు, రమేష్ జోడీ రన్నర్స్‌గా నిలిచారు. అధికారుల విభాగంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ మరియు మెదక్ సీఐ మహేష్ జోడీ విజేతలుగా నిలిచారు. అధికారుల సింగిల్స్ విభాగంలో మెదక్ సీఐ మహేష్ విజేతగా నిలవగా, ఆర్ఎస్ఐ సుభాష్ రన్నర్‌గా నిలిచారు.మహిళల విభాగంలో నిర్వహించిన పోటీల్లో తేజస్విని, దేవిభాయి విజేతలుగా నిలవగా, సరిత, కవిత రన్నర్స్‌గా నిలిచారు. మహిళల సింగిల్స్ విభాగంలో మౌనిక విజేతగా నిలవగా, పూజ రన్నర్‌గా నిలిచింది. అథ్లెటిక్స్ పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి జిల్లా ఎస్పీ ట్రోఫీలు, మెడల్స్ అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది విధుల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. రోజువారీ విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీ పడటం అభినందనీయమని అన్నారు. మెదక్ జిల్లా నుండి పలువురు సిబ్బంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది సిబ్బంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా పేరును మరింత ఉన్నతంగా నిలపాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, శుభష్ చంద్ర బోస్, రంగనాథ్, సీఐలు జార్జ్, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ సీనియర్ నాయకుడు గౌండ్ల కృష్ణ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**చేవెళ్ల, మార్చి (ప్రజాదర్బార్ ):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్ జన్మదిన సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ అభివృద్ధికి చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాజు, కృష్ణారెడ్డి, రామకృష్ణ, వీరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే




**అల్వాల్, మార్చి 12 (ప్రజాదర్బార్) :** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ ఇంద్రానగర్ కాలనీలోని గురువారం జామా రహీమ్ మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ తో కలిసి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సయ్యద్ మోసిన్, ఫరీద్, మహమ్మద్ హర్షద్, ఆతిఫ్, శ్రీధర్ గౌడ్, దేవేందర్ గౌడ్, సతీష్, చరణ్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి గట్టు మైసమ్మ తల్లి దేవాలయం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు

## - హలాల్ విధానం వద్దు -- జట్కా పద్ధతినే అనుసరించాలని విజ్ఞప్తి



చింతపల్లి, మార్చి 12: ప్రజా దర్బార్‌చింతపల్లి మండల కేంద్రంలోని గట్టు లక్ష్మీ మైసమ్మ తల్లి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమైన సందర్భంగా భక్తులు సంప్రదాయ పద్ధతులను పాటించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ చింతపల్లి ఆధ్వర్యంలో దేవాలయం ప్రాంగణంలో ప్రత్యేక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఉత్సవాల సమయంలో అమ్మవారికి మొక్కులు చెల్లించే సందర్భంగా హలాల్ విధానాన్ని అనుసరించకూడదని, హిందూ సంప్రదాయానికి అనుగుణంగా జట్కా పద్ధతినే పాటించాలని ఫ్లెక్సీలో సూచించారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కుక్కడపు రామకృష్ణ మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రం మరియు పరిసర గ్రామాల నుంచి ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో భక్తులు గట్టు లక్ష్మీ మైసమ్మ తల్లి దేవాలయానికి వచ్చి మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. హిందూ ఆచార సంప్రదాయాల ప్రకారం అమ్మవారికి సమర్పించే బలులను జట్కా పద్ధతిలోనే నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు. హలాల్ విధానం ఇతర మతాలకు సంబంధించినదని, అందువల్ల అమ్మవారికి సమర్పించే నైవేద్యం మరియు మొక్కులను జట్కా విధానంలోనే నిర్వహించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా చింతపల్లి బీజేపీ మాజీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా భక్తులు సంప్రదాయాలను గౌరవిస్తూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించాలని అన్నారు. స్థానికంగా కొనసాగుతున్న ఆచార సంప్రదాయాలను పాటించడం ద్వారా దేవాలయ పరంపరను కాపాడుకోవచ్చని తెలిపారు. దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ద్వారా భక్తులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# చివరి క్షణాల్లోనూ విడిపోని స్నేహం...

## -రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం



**మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 12:**-మహబూబాబాద్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మరిపెడ మండలం లచ్య తండా పరిధిలోని ఎన్‌హెచ్--365 జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరణంలో కూడా వీడని వీరి స్నేహం స్థానికులను కలిచివేసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉదయ్ కిరణ్(21) మరియు భిక్షం(22) అనే ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్ నుంచి మరిపెడ వైపు ప్రయాణిస్తున్నారు. చిన్ననాటి నుంచే కలిసి పెరిగిన వీరిద్దరూ ప్రాణ స్నేహితులుగా స్థానికులకు సుపరిచితులు. ఈ క్రమంలో మార్గమధ్యంలో గుర్తుతెలియని వేగవంతమైన వాహనం వారి వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది.ప్రమాదం అనంతరం మృతదేహాలను పరిశీలించిన సమయంలో ఇద్దరూ ఒకరినొకరు హత్తుకుని ఉన్న దృశ్యాలు కుటుంబ సభ్యులు, బంధువులను తీవ్ర ఆవేదనకు గురిచేశాయి. మరణంలో కూడా వీడని వీరి స్నేహం అక్కడున్న వారిని కలచివేసింది.సమాచారం అందుకున్న వెంటనే మరిపెడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# హుస్నాబాద్ లో కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు..!



**హుస్నాబాద్ మార్చి 12 ప్రజాదర్బార్**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో కోతుల దాడిలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణంలోని రెడ్డి కాలనీలో బైక్ పై వెళుతున్న వ్యక్తిపై కోతులు అకస్మాత్తుగా దాడులు చేశాయి. ఈ దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలో కోతుల తీవ్రత అధికంగా ఉందని, పలుమార్లు అధికారులకు, నాయకులకు తెలిపిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు పట్టణ ప్రజలు వాపోతున్నారు. కోతులు బెడుద నుంచి తమను రక్షించాలని వారు కోరుతున్నారు.

# 18వేల జీతం తో పాటు ఉద్యోగ భద్రత ఆశా కార్యకర్తలకు కల్పించాలి

## - ఆశా కార్యకర్తల సంఘం జిల్లా నాయకురాలు జయమ్మ




**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**ఆశ కార్యకర్తలకు 18 వేల జీతం, ఉద్యోగ భద్రత కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించాలని కోరుతూ గురువారం మండల పరిధిలోని వెంపటి పల్లె దవాఖాన వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు జయమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గెలిచి మూడు సంవత్సరాల అయినప్పటికీ నేటి వరకు కూడా ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం18 వేల జీతం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఆశలకు 40 శాతం మాత్రమే జీతాలు ఇచ్చి, మిగిలిన వారికి జీతాలు పంపిణీ చేయకపోవడం దురదృష్టకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం మండల నాయకురాలు సుజాత, కమలమ్మ ,రాజేశ్వరి,లీలమ్మ,యాగలక్ష్మి శోభా,పద్మ,వెంకటమ్మ ,సరితా,సంధ్య,కోకిల, మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే

- "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"
-తెలంగాణ,బీ.సీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్




**హైదరాబాద్,మార్చి 12.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన" ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" జూన్ 12 వరకు కొనసాగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన అన్ని కార్యక్రమాలను జయప్రదం చేయాలని, తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతీ శ్రీకాంత్ గౌడ్ అధికారులను కోరారు. గురువారం నాడు, దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్, బీసీ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం అందులో ఒక భాగం అని అన్నారు 99 రోజుల కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అందరినీ భాగస్వాములను చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని, ప్రతిరోజు పార్కులకు వచ్చే వాకర్లు ఈ ప్రత్యేక పరిశుభ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేసేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పారిశుద్ధ్యనికి మొదటి ప్రాధాన్యంవేసవి ప్రారంభమైందని, దీనితో పాటు దోమల బెడద కూడా ప్రారంభమైంది కావున పారిశుద్ధ్య కార్యక్రమానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. రోడ్ల శుభ్రం, డ్రైన్ల శుభ్రం, అంగన్ వాడిలు, మార్కెట్లు, హాస్టళ్ళు, బస్టాండ్లలో శుభ్రత, రోడ్ల వెంట ఖాళీ ప్రదేశాలలో చెట్లపొదలు తొలగింపు, వంటి పనులు ఇందులో భాగం గా ఉంటాయని అన్నారు. రెవిన్యూ ఆగ్ మెంటేషన్ కింద కొత్త ఇండ్లు, పరిశ్రమలు, కమర్షియల్ భవనాల అసెస్మెంట్, ట్రేడ్ లైసెన్స్ జారీ, మార్కెట్లు షాపింగ్ కాంప్లెక్స్ వేలం పూర్తి 100% టాక్స్ ల వసూళ్లు ఇతర ఫీజులు వసూళ్ళు, 2026- 27 సంవత్సరానికి టాక్స్ల నిర్ధారణ,పంచాయతీలు, అంగన్ వాడీ భవనాలు, సిసి రోడ్ల నిర్మాణం వంటి పనులు, చేపడతారని వివరించారు. తాగునీటికి సంబంధించిన పైపుల రిపేర్, పైపులతో కొత్త కనెక్షన్లు వంటివి గుర్తింపు వాటి రిపేర్లు కొత్త కనెక్షన్లకు మెటీరియల్ సేకరణపై కార్యాచరణ ప్రణాళిక, అధికారులు తయారు చేస్తారని పంచాయతీ నిధులు 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం ఇతర వనరుల గుర్తింపు పూర్తి చేస్తారని అన్నారు. అన్ని ఇళ్లలో ద్రవ, ఘన, వ్యర్థాలను విడదీసి సేకరించే పని ప్రతి గ్రామ పంచాయతిది అని కంపోస్టు ఎరువు తయారీ వరద నిర్వహణ పద్ధతులపై శిక్షణ,




ఈ వేస్ట్, బయో మెడికల్ వేస్ట్, శానిటరీ వేస్ట్, సేకరణ సురక్షితంగా డిస్పోజ్ చేయడం ద్రవ్య వ్యర్థాల నిర్వహణ చర్యలు కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ల వంటి వాటిని చేపడుతారని పేర్కొన్నారు. ఉపాధి హామీ అమలు తీరు చేపట్టిన పనులను పరిశీలిస్తారని వర్షాకాల సన్నద్ధతలో భాగంగా వరద నీటి కాలువల డిసిల్టింగ్, లోతట్టు ప్రాంతాల ఫీలింగ్ యాంటీ లార్వా కెమికల్స్, ఫాగింగ్ స్ప్రే, శుక్రవారం డ్రై డే పాటింపు, ఉపాధి హామీ కింద మొక్కల పెంపకం, వాటికోసం స్థలాల గుర్తింపు,మొక్కలు నాటడం వంటి పనులు చెయ్యాలని అన్నారు. నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి అనూహ్య స్పందన లభించింది. బీసీ కార్పొరేషన్ కు సంబంధించిన అన్ని పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలని, అందుకు కావలసిన కార్యాచరణను రూపొందించుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ కమిషనర్ శ్రీమతి బాలమాయాదేవి, ఎండి మల్లయ్య భట్టు, సీఈఓ అలోక్ కుమార్, ఎం.డి.లు ఉదయ్ ప్రకాష్, శ్రీమతి ఇందిరా, శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు మరియు సిబ్బంది, పాల్గొన్నారు.

## అంబులెన్సులో పురిటి నొప్పులు: మగబిడ్డకు జన్మనిచ్చిన తల్లి



**నెల్లికుదురు(ప్రజాదర్బార్)12మార్చి :** మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణికి 108 సిబ్బంది పునర్జన్మ ప్రసాదించారు. ఏడు నెలల గర్భవతి అయిన దాస్లోజ్ కల్యాణికి అర్ధరాత్రి సమయంలో తీవ్రమైన కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు సాధారణ నొప్పేనని భావించి 108కి సమాచారం అందించారు. వెంటనే అంబులెన్సుతో అక్కడికి చేరుకున్న సిబ్బంది మల్లేష్, సుధాకర్ ఆమె పరిస్థితిని గమనించి పురిటి నొప్పులుగా గుర్తించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంబులెన్సులోనే ప్రసవం చేసి నెలలు నిండని మగబిడ్డను కాపాడారు. సమయానికి వాహనం రాకపోయినా, సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించకపోయినా తల్లి బిడ్డల ప్రాణాలకు ముప్పు ఉండేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆపదలో ఆదుకొని తల్లి బిడ్డలను క్షేమంగా ఉంచిన సిబ్బందిపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు.

## అలియాబాద్ మున్సిపాలిటీలో ఏకపక్ష నిర్ణయాలపై కౌన్సిలర్ ఆగ్రహం



**శామీర్ పేట,మార్చి12(ప్రజాదర్బార్):**అలియాబాద్ మున్సిపాలిటీలో కమిషనర్, చైర్మన్ కుమ్మక్కై ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని 7వ వార్డు కౌన్సిలర్ గాదే వెంకటేష్ ఆరోపించారు. మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ నిర్వహించకుండా, తీర్మానం లేకుండానే ఇష్టానుసారంగా బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ విషయంపై ప్రశ్నించగా ఇది గ్రామపంచాయతీ వ్యవస్థ కాదని, మున్సిపల్ వ్యవస్థలో ఇలాగే జరుగుతుందని కమిషనర్ సమాధానం ఇచ్చారని తెలిపారు. కౌన్సిల్ మీటింగ్ లేకుండా బడ్జెట్ కేటాయించడం సరికాదని, ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## హ్యూమన్ రైట్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా టీం సభ్యులు ఆధ్వర్యంలో గురువారం క్యాలెండర్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దేశాగానీ అశోక్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు రమేష్, తుంగతుర్తి నియోజకవర్గం సభ్యులు తడకమళ్ళ రవికుమార్, స్వర్గం మల్లయ్య,మాచర్ల అనీల్,రిటైర్ టీచర్ పురుషోత్తం, వెంకట నర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు సంజయ్ దారెటు..!

- రాజకీయ భవిష్యత్ పై త్వరలో ప్రకటన..!
- విద్యార్థి దశ నుండి నేటి రాజకీయ ప్రస్థానం వరకు

**చిట్యాల మార్చి 12 (ప్రజాదర్బార్)**విద్యార్థి దశ నుండే చురుకైన రాజకీయం ముద్ర వేసుకుని విద్యార్థి సంఘాల పోరాటంలో తనదైన మార్క్ రాజకీయం, తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి కూనూరు సంజయ్ దాస్.సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ రాజకీయ నాయకుడు.నాడు ఉద్యమ పోరాటంలో తనదైన మార్క్ చూయించిన వ్యక్తి రాజకీయ భవిష్యత్ పై ఉత్కంఠ నెలకొంది.సొంతగూటిగా భావించే బీఆర్ఎస్ వైపు వెళ్తారా, లేక తెలంగాణ జాగృతి సంస్థలో కీలక పాత్ర పోషిస్తారా, లేక అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతారా అన్న విషయంపై ఆసక్తి నెలకొంది.సంజయ్ దాస్ గౌడ్ తీసుకునే నిర్ణయం స్థానికంగా ప్రాంతీయ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

**విద్యార్థి దశ నుండే రాజకీయం :**

విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని విద్యార్థుల సమస్యలపై అప్పటి పాలకులను ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ యువతలో స్ఫూర్తి నింపాడు. బిఆర్ఎస్ పార్టీ అనుబంధం బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శిగా,బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా,జాగృతి రాష్ట్ర నాయకునిగా అంచెలంచెలుగా ఎదిగి తెలంగాణ ఉద్యమంలో, కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి ద్వారా కవితకు ముఖ్య అనుచరుడిగా, ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) లో కీలక నాయకుడిగా ఎదిగి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వద్ద కీలక నాయకునిగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కి ముఖ్య అనుచరుడిగా ముద్ర వేసుకున్నాడు. నేటి ఎమ్మెల్యే నాడు గులాబీ పార్టీ లో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కీలక నాయకునిగా ఆయన వెన్నంటే నడిచాడు.ప్రస్తుతం రాజకీయంగా జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్న సంజయ్ ఏ పార్టీలో చేరితే తన రాజకీయ భవిష్యత్ బాగుంటుందనే దానిపై సమాలోచనలు చేస్తూనే నకిరేకల్ నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి కోసం తన పాత్ర ఉండాలంటే అధికార పార్టీతో కలిసి పనిచేయాలా,లేకపోతే గత సొంత గూటికి (బిఆర్ఎస్) లోకి వెళ్తే ఎలాఉంటుందనేది అవసరమైన సూచనలు సలహాలు తీసుకుంటూ కార్యచరణ రూపొందిం చుకుంటున్నారని సమాచారం. ఏది ఏమైనా ఉగాది తరువాత రాజకీయ భవిష్యత్ పై



నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది.మారుతున్న పరిస్థితుల మధ్య జాతీయ పార్టీలో చేరతారా,ప్రాంతీయ పార్టీలో చేరతారో చూడాలి **మరి. సేవా కార్యక్రమాలలో ముందుంజ :**

రాజకీయాలే కాదు సేవా కార్యక్రమాలలో తనదైన మార్క్ వేశాడు సంజయ్ దాస్. నిత్యం ఏదో సందర్భంగా సేవా చేస్తూనే సమాజసేవలో నేను సైతం అనేలా తనకి తోచిన సాయం చేస్తూ శభాష్ అనిపించుకున్నాడు. పేద విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్‌లు ఉన్నత చదువులకు, కష్టాల్లో ఉన్న పేదలకు ఆర్థిక సాయం చేస్తూ సమాజ సేవలో ముందంజలో ఉంటూ, నిస్వార్థ సేవా భావంతో సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.


**త్వరలో భవిష్యత్ కార్యాచరణ : సంజయ్ దాస్**

ప్రజల అభిమానంతో రాజకీయాల్లో ఉన్నాను.విద్యార్థి దశనుండే ప్రజలు ఆదరించారు.ఆశయాలు, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని తాను నిర్ణయం తీసుకుంటా నన్ను ఆదరించి,అభిమానించి ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా త్వరలోనే నా అనుచరులు అభిమానులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై ఒక నిర్ణయం తీసుకుని పూర్తి వివరాలను వెల్లడిస్తా..

# డీఎంపీహెచ్ఏ మేల్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి

- కోర్స్ పూర్తి చేసి 12 సంవత్సరాలు గడిచినా ఉద్యోగావకాశాలు లేవు
- నోటిఫికేషన్ కోసం నిరుద్యోగ విద్యార్థుల ఎదురు చూపులు
- ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**సదాశివనగర్, మార్చి 12 (ప్రజాదర్బార్):** రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న డీఎంపీహెచ్ఏ (ఐఫీూనా) మేల్ పోస్టులను వెంటనే భర్తీ చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగ యువత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. డీఎంపీహెచ్ఏ కోర్సు పూర్తి చేసి 12 సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు సరైన నోటిఫికేషన్ వెలువడకపోవడంతో తమ భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డీఎంపీహెచ్ఏ కోర్సు పూర్తి చేసిన యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ ఆ ఆశలు నెరవేరడం లేదని వారు తెలిపారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగం వస్తుందనే నమ్మకంతో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ ఖాళీగా ఉన్న డీఎంపీహెచ్ఏ మేల్ పోస్టులను భర్తీ చేయడంలో ఆలస్యం జరుగుతుందని అభ్యర్థులు విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో డీఎంపీహెచ్ఏలు కీలక పాత్ర పోషిస్తారని, అయినప్పటికీ ఈ పోస్టులను నిర్లక్ష్యం చేయడం సరైన చర్య కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా డీఎంపీహెచ్ఏ అర్హతలు కలిగిన యువత పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతి సంవత్సరం



కొత్తగా కోర్సు పూర్తి చేసే అభ్యర్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో యువతలో ఆందోళన పెరుగుతోంది. కొందరు అభ్యర్థులు వయోపరిమితి దాటిపోతుందేమోనని కూడా భయపడుతున్నారని తెలిపారు.డీఎంపీహెచ్ఏ మేల్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని నిరుద్యోగ యువత ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నియామకాలు చేపడితే ఒకవైపు నిరుద్యోగ సమస్య కొంతవరకు తగ్గడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు కూడా మరింత మెరుగుపడతాయని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.అందువల్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న డీఎంపీహెచ్ఏ మేల్ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెండింగ్ లోఉన్న భూసేకరణ, ఇతర అంశాలను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ ఆర్ అండ్ ఆర్ కమీషనర్ కే శివకుమార్ నాయుడు

**వనపర్తి మార్చి 12(ప్రజా దర్బార్)**జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ, ఇతర పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కే శివకుమార్ నాయుడు ఆదేశించారు. తెలంగాణ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు గురువారం నాడు వనపర్తి జిల్లాలో ఆకస్మికంగా పర్యటించారు . ?ఈ పర్యటనలో భాగంగా ఆయన ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న పలు నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాలు, పునరావాస పనుల పురోగతి అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో గణపసముద్రం ప్రాజెక్టులో భాగంగా పెండింగ్లో ఉన్న 197 ఎకరాల భూసేకరణకు వెంటనే ఎంజాయ్మెంట్ సర్వే పూర్తిచేసి ప్రిలిమినరీ నోటిఫికేషన్ దారి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కర్నె తాండ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్ 26 ఎకరాల భూసేకరణకు పెగ్ మార్కింగ్ ఈనెల 14వ తేదీలోపు పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు.




మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద డి 1, డి 5, డి 8, ప్యాకేజ్ 29 కు సంబంధించి 92 ఎకరాల భూసేకరణకు పెగ్ మార్కింగ్ త్వరగా వారంలోపు కంప్లీట్ చేయాలి అన్నారు. ఘనపూర్ బ్రాంచ్ కెనాల్ కు సంబంధించి మార్కింగ్ పూర్తయిన 31 ఎకరాల భూమికి సంబంధించి సర్వే శాఖ అధికారులు వెంటనే ఎంజాయ్మెంట్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.అంతకుముందు కొత్తకోట మండల పరిధిలోని కానాయిపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్ తో పాటు, శంకర సముద్రాన్ని సందర్శించిన కమిషనర్ అరెండర్ సెంటర్లో పెండింగ్ అంశాలను త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ నాగేందర్, ఎస్ ఈ చంద్రశేఖర్, ఈ ఈ కేశవరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సర్వే ఏడి శ్రీనివాసులు, ఇతర రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల అండ ఎర్రజెండా

**నెక్కొండ(ప్రజాదర్బార్)12మార్చి** : భూపోరాటాల యోధుడు, సీనియర్ నాయకుడు ఉంద్రాతి లక్ష్మయ్యను కేసముద్రం మండల పార్టీ నాయకులు గొడిసాల వెంకన్న, జయరాజు మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ అనుభవాలు, రేపటి ప్రజా కార్యాచరణ, ప్రస్తుత పాలన తీరుపై ఈ సందర్భంగా చర్చించారు. లక్ష్మయ్య మాట్లాడుతూ ఎర్రజెండా ఎప్పుడూ నిరుపేదల పక్షాన పోరాడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం ఆ పార్టీతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. గత పోరాటాల స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.



# కోతుల నివారణకు సర్పంచ్ కొత్త ప్లాన్





**కొమురవెల్లి మార్చి 12( ప్రజాదర్బార్) :**సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రం కావడంతో నివారించేందుకు సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు వినూత్న ప్లాన్ తో చర్యలు చేపట్టారు. గురువారం చింపాంజీ వేషధారణ ధరించి గ్రామంలోని వీధుల్లో, మల్లన్న ఆలయం పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ కోతులను తరిమికొట్టారు. ఎలుగుబంటి వేషధారణ చూసి భయపడిన కోతులు గ్రామం విడిచి పారిపోయాయి. ఈ వినూత్న ప్రయత్నంతో గ్రామస్తుల ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తున్న సర్పంచ్ ని స్థానిక ఎస్సై మహేష్, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు గొల్లపల్లి కిష్టయ్య, శ్రీనివాస్, కనకయ్య, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com